




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 13 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 298 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ



2లో..

# తప్పులు లేకుండా 'ప్రజాపాలన' డాటా

## అన్ని శాఖలు పంచుకొని లోపాలు సరిదిద్దాలి సబ్ కమిటీ సమావేశంలో మంత్రుల ఆదేశాలు

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు కావాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. డాటాను సీజీజీతోపాటు ఐటీ, ఇతర శాఖలు పంచుకొని, ఏవైనా లోపాలు ఉంటే సవరించాలని సూచించింది. ప్రజాపాలనపై నియమించిన సబ్ కమిటీ శుక్రవారం సచివాలయంలో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజా పాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? డాటా ఎంట్రీ ఎంత వరకు పూర్తయింది? ఐదు గ్యారెంటీలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల్లో గ్యారెంటీ వారిగా వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? తదితర అంశాలపై చర్చించారు. సీనియర్ అధికారులు ఐదు గ్యారంటీల అమలుకోసం యాక్షన్ ప్లాన్ చేయడానికి అభిప్రాయాలు తెలిపారు. ఐదు గ్యారెంటీల లబ్ధి పొందడానికి అసలైన దరఖాస్తుదారుల ఎంపిక విధానం గురించి మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాపాలన దరఖాస్తు డాటా సేకరణలో కానీ, ఎంట్రీలో కానీ ఎవరూ దరఖాస్తుదారులను ఓటీపీ అడగలేదని మంత్రులు స్పష్టం చేశారు. ఓటీపీ అనే అంశం దరఖాస్తులోనే లేదని, ఎవరైనా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి దరఖాస్తుదారులను ఓటీపీ అడిగితే ఇవ్వవద్దని కోరారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరస్తులు అడిగే ఓటీపీకి, ప్రజాపాలనలో సేకరించిన దరఖాస్తులకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.



## టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకానికి

# నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
టీఎస్‌పీఎస్సీలో ఖాళీగా ఉన్న చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అర్హులైన అభ్యర్థులు www.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు నమూనా పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. ఆ దరఖాస్తులను ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు secy-ser-gad@telangana.gov.in మెయిల్‌కు పంపించవచ్చని పేర్కొంది. ఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల పదవులకు కావాల్సిన అర్హతలు, ఇతర వివరాలను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది.


మరో టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు రాజీనామా

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) సభ్యురాలు సుమిత్ర ఆనంద్ తనోబా తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వం మారడం.. ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కలత చెందిన ఆమె శుక్రవారం గవర్నర్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. వ్యక్తుల కారణంగా వ్యవస్థపై మచ్చ పడిందని జరిగిన దుష్పరిణామాలకు సభ్యులుగా తమ ప్రమేయం ఏమీ లేదని అయినా కమిషన్ మార్పే ప్రక్షాళన అనే స్థాయిలో జరిగిన ప్రచారం తీవ్రంగా బాధించిందని సుమిత్రానంద్ అన్నారు. ఉద్యోగ నామ సంవత్సరం అనుకున్న సంవత్సరమే ఎన్నికల సంవత్సరం కావడం వల్ల తాము ఉద్యోగ నియామక ప్రక్రియను సజావుగా జరపలేకపోయామని సుమిత్రానంద్ విచారం వ్యక్తం చేశారు.

ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ డాక్టర్ బీ జనార్ధన్‌రెడ్డి, సభ్యులు బండి లింగారెడ్డి, ఆర్ సత్యనారాయణ, కారం రవీందర్‌రెడ్డిలు రాజీనామాలు సమర్పించారు. వీరి రాజీనామాలను ఇటీవలే గవర్నర్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలని నిర్ణయించుకున్న సుమిత్ర ఆనంద్ తనోబా శుక్రవారం టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి చేరుకుని, తన సిబ్బంది ద్వారా గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించారు. ప్రస్తుతం కోట్ల అరుణకుమారి ఒక్కరే కమిషన్ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.


## ఢిల్లీకి సీఎం రేవంత్

పార్టీ పెద్దలతో కీలక భేటీలు రోజంతా బిజీబిజీ?



• 2లో

## ఎయిర్‌పోర్టులో రూ.6కోట్ల విలువైన వజ్రాలు పట్టివేత



• 2లో

## ఒక్క టెస్టుతో 18 క్యాన్సర్ల గుర్తింపు


కొత్త డీఎన్ఏ అభివృద్ధి




• 2లో

## కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే

# ప్రసక్తే లేదు..!




మిగతా 2 లో..

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐదేళు కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీల పుస్తకంను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాగా చదవి, అవి అమలు చేసేంత వరకు వదలొద్దు అని కార్యకర్తలకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. ఒక్క నెలలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్ లో జరిగిన భువనగిరి పార్లమెంట్ సమీక్ష సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్నజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిగతా 6 నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు."ఎన్నికల్లో ఎదురు దెబ్బలు,

## బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదు..

కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని, ఓటమిని అంగీకరించే పరిస్థితిలో మాజీ మంత్రి కేటీఆర్ లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం తప్ప పనులు చేయలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద స్కాం అని, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అని, కేవలం కమీషన్‌ల కోసం రీ డిజైన్ చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను మళ్లించిందన్నారు. నిధుల దారి మళ్లింపును చర్చకు రాకుండా చేసేందుకు దలితబందును తెరపైకి తెచ్చారన్నారు. గిరిజనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిండా ముంచిందని, అందుకే వాళ్ళు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ బంధుల పేరుతో ఎన్నికల ముందు హాడావిడి చేసారన్నారు. బీఆర్ఎస్ పరోక్ష మిత్ర పక్షంగా భావిస్తున్న బీజేపీ పక్కలో బల్లంలా కాచుకుని ఉందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రావన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చడం కాదని.. అధి నాయకుడిని మార్చాలని ప్రజలు డిసైడ్ అయ్యారని.. మార్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## రిటైర్డ్ ఐఏఎస్ ఇంటిని కాజేసే కుట్ర

# ఐపీఎస్ నవీన్‌కుమార్ అరెస్టు

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**



రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధానాధికారి (సీఈవో), రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బన్వర్‌లాల్ ఇంటిని కబ్జా చేసేందుకు ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో జనవరి 12వ తేదీ శుక్రవారం సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్‌ను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2014 నవంబర్ 1 నుంచి ఐదేండ్ల కాలానికి రెంటల్ అగ్రిమెంట్ తో ఒరుసు సాంబశివరావు, బన్వర్‌లాల్ ఇంటిని అందెకు తీసుకున్నాడు. భన్వర్ లాల్ 2019, జూన్ లో రిటైర్ అయిన తర్వాత అధికారిక నివాసం ఖాళీ చేశారు. దీంతో జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లోని తన సొంతింటికి రావాలనుకున్నారు. అగ్రిమెంట్ ప్రకారం తన ఇంటిని ఖాళీ

మిగతా 2 లో..

## పేదల కష్టాలను దూరం చేస్తున్న సర్కార్

హుస్నాబాద్ నియోజకవర్గం ఇందుర్తి వికసిత్ భారత్ లో పాల్గొన్న బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
మీకు జీవన జ్యోతి, సురక్షా భీమా పథకాల గురించి తెలుసా?.... మీలో ఎంతమందికి ఆయుష్మాన్ భారత్ కార్డులున్నాయి?...మీకు ఉపాధి హామీ పథకం కింద పైసలన్నీ సకాలంలో వస్తున్నాయా?.... ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారా?...రేషన్ బియ్యం ఎంతమందికి వస్తున్నాయి? వాటికి డబ్బులెవరు చెల్లిస్తున్నారో మీకు తెలుసా?...మీరు పొలాల్లో వాడే యూరియా బస్తా వాస్తవ ధర ఎంత? మీరు చెల్లించేది ఎంత? మిగిలిన సబ్సిడీ అంతా ఎవరు భరిస్తున్నారో తెలుసా?.... కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర"లో పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,

మిగతా 2 లో..



# పేదల కష్టాలను దూరం చేస్తున్న సర్కార్



ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆ గ్రామస్తులను ఉద్దేశించి అడిగిన ప్రశ్నలివి%ొా% తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఏ మేరకు అవగాహన ఉంది? ఎంత మంది ఆ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారనే అంశంపై ఆరా తీశారు%ొా% కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలందరికీ అందుతున్నాయా? లేదా? అని తెలుసుకోవడంతోపాటు అర్హులైన పేదలందరికీ వాటి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. పేద కుటుంబం నుండి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అని, అందుకే వారి కోసమే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే%ొా.

%జీవన్ జ్యోతి, సురక్షా బీమా పేరుతో మోదీ ప్రభుత్వం బీమా పథకాలు ప్రవేశపెట్టింది. ప్రతిరోజు ఒక్కో కుటుంబం రూపాయిన్నర చొప్పున ఏడాది రూ.450లు కడితే.. ఏదైనా కారణంవల్ల చనిపోతే మీ కుటుంబానికి రూ.4 లక్షలదాకా ఆర్ధిక సాయం అందుతుంది. అటల్ పెన్షన్ యోజన పేరుతో స్కీం ఉంది. ఇందులో చేరితే వృద్దాప్యంలో నెల నెలా ఆర్ధిక సాయం అందుతుంది. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఉచితంగా వైద్య చికిత్స చేస్తారు. ఇట్లాంటి స్కీంలు ఉన్నాయనే విషయాన్ని చాలా మందికి తెలియదు. అందుకే అందరికీ అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా వికసిత్ సంకల్ప భారత్ యాత్ర కార్యక్రమాన్ని ఊరూరా నిర్వహిస్తున్నాం. ఒకప్పుడు క్షయ వ్యాధి అంటే భయపడిపోయేవాళ్లు. కానీ ఇప్పుడు చికిత్స ఉంది. ఇక్కడే పోశవ్వ క్షయ వ్యాధి నుండి పూర్తిగా కోలుకున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాలి.

అట్లాగే రైతులకు మోదీ ప్రభుత్వం ఎంతో సాయం చేస్తూ అండగా నిలబడుతోంది. యూరియా బస్తా అసలు రేటు ఎంతో తెలుసు కదా? 2 వేల 274 రూపాయలు. మీరు చెల్లించేది రూ.274 లు మాత్రమే. మిగిలిన పైసలన్నీ ఎవరు భరిస్తున్నారో తెలుసా?... మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంటే ఒక్క ఎకరానికి 3 బస్తాలు వాడితే.. యూరియా ద్వారానే రూ. 6 వేలు సబ్సిడీ పొందుతున్నారు. అట్లాగే డీఏపీ అసలు ధర రూ. 2,324 లు. మీరు చెల్లించేది రూ.1200లు మాత్రమే. మిగిలిన 11 వందలకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఎకరానికి రెండు బస్తాలు వాడితే రూ.2,200 లకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో చెల్లిస్తోంది. ఈ లెక్కన యూరియా, డీఏపీ పేరుతో ఎకరానికి 8 వేల సబ్సిడీ ఇస్తోంది. ఇది గాకుండా కిసాన్ సమ్మాన్ నిధి కింద ఎకరానికి రూ. 6 వేల నగదు మీ అకౌంట్లో మోదీ ప్రభుత్వం వేస్తోంది. అట్లాగే 2014లో రైతుకు చెల్లించే కనీస మద్దతు ధర ఎంత? రూ.1300లు%ొా% ఇప్పుడు ఎంత ఇస్తున్నారు. రూ.2214లు చెల్లిస్తున్నారు. అంటే దాదాపుగా కనీస మద్దతు ధర రెట్టింపు అయ్యింది. దీనిని బట్టి రైతులకు న్యాయం చేస్తున్నదెవరో మీరే ఆలోచించండి. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడకం, డ్రోన్ వినియోగంతో సాగు చేసుకునే పద్దతులన్నీ ఈ కార్యక్రమంలో అధికారులు వివరిస్తున్నారు. ప్రజలంతా అవగాహన కల్పించుకోవాలి.

"కేంద్రమే ఉచితంగా పేదలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రేషన్ బియ్యం అందిస్తోంది. ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని కల్పిస్తోంది. ఇక్కడున్న వాళ్లలో ఎవరైనా కట్ట (జాతీయ ఉపాధి హామీ పథకం) పనికి పోతున్నారా? ఆ పైసలన్నీ ఎవరిస్తున్నారో మీకు తెలుసా? మీలో ఎవరికైనా జీరో బ్యాలెన్స్ తో బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా? ఆ అకౌంట్లన్నీ ఎవరు తీయించారో తెలుసా?"మొన్నామధ్య దారిలో వెళుతుంటే రోడ్డుపై కంకుల కాల్చుతున్న ఆమె కన్పించింది. వెహికల్ ఆపి మొక్క కంకులు తీసుకున్నా%ొా% పైసలివ్వబోతుంటే.. "సార్ ఫోన్ పే చేయండి" అని ఆ మహిళ చెప్పడంతో ఆశ్చర్యపోయా. ఆమెకు పెద్దగా చదువు రాదు.. అయినా డిజిటల్ ద్వారా లావాదేవీలు జరుపుతోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఈరోజు సామాన్యులు కూడా నగదుతో పనిలేకుండా డిజిటల్ లావాదేవీలు జరపగలుగుతున్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం రూపాయి విడుదల చేస్తే లబ్దిదారుడి చేతికి వచ్చే సరికి 15 పైసలే అందేవని, మిగిలిన పైసలన్నీ మధ్య దళారుల జేబుల్లోకి వెళ్లేవని ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధే ఈ విషయాన్ని స్వయంగా చెప్పారు. మోదీ తీసుకున్న విప్లవాత్మక చర్యలవల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఇచ్చే ప్రతి పైసా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోకి వెళుతోంది.

చిన్ననాటి గ్యాస్ కష్టాలు గుర్తు చేసుకున్న బండి సంజయ్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గ్యాస్ కనెక్షన్ల అంశం వచ్చే సరికి బండి సంజయ్ తన చిన్నప్పటి అనుభవాలను, తన మాతృమూర్తి, సోదరి పడ్డ కష్టాలను గుర్తు చేసుకున్నారు%ొా% "నా చిన్నప్పుడు మా అక్కతో కలిసి పెండ (పేడ) తీసుకొచ్చి గోడకు కొట్టి పిడకలు తయారు చేసే వాళ్లం. ఆ పిడకలు ఎండిన తరువాత వాటిని పొయ్యిలో పెట్టి వెలిగించి వంట చేసే వాళ్లం. ఆ సమయంలో వచ్చే పొగ కష్టాలతో మా అమ్మ పడే బాధలను స్వయంగా చూసిన. ప్రధాని మోదీగారు మహిళలు పడుతున్న వంటింటి కష్టాలను తొలగించేందుకే ఉజ్వల పేరుతో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించి ఆదుకుంటున్నరు."అని స్మరించుకున్నారు.

# కొత్త కరెంట్ పాలసీ అంటే పాత పద్ధతేనా?

**బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజకీయం అంటే ఆటలు**
**తెలంగాణ ప్రజల బతుకుదెరువు కోరేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే**
**మెదక్ జిల్లా జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో హరీశ్‌రావు**

మనోహరాబాద్, జనవరి 12: కొత్త విద్యుత్తు పాలసీ తెస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు మళ్లీ దొంగరాత్రి బావుల కాడ కరెంటు కోసం ఎదురుచూసే పరిస్థితి తెస్తుందా? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రూపాయి బిల్లు లేకుండా కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చేదేమిటని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.
అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ పదేండ్ల పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని వివరించారు. ప్రభుత్వ దవాఖానలను బాగు చేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రాజకీయం ఎక్కువ, అధికారం అంటే మక్కువ, రాజకీయం అంటే వాళ్లకు గేమ్ లాంటిందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు రాజకీయం అంటే తెలంగాణ ప్రజల బతుకుదెరువు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. తెలంగాణకు కష్టమొచ్చినా, ఆపదొచ్చినా ఢిల్లీలో కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. ఓడిపోయినంత మాత్రాన తెలంగాణ ప్రజలను విడిచిపెట్టిపోమని, ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలిచి అసెంబ్లీలో గొంతు విప్పుతామని చెప్పారు. ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మెదక్ జెడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమతలతాశేఖర్‌గౌడ్, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# రద్దుల బాటలో మార్కెట్ కమిటీలు?

**ఇప్పటికే అంతర్గతంగా చర్యలు ప్రారంభం**
**క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి**
**ప్రస్తుత చట్టంలో మార్పులు చేయాలి**
**రాష్ట్రంలో 193 వ్యవసాయ మార్కెట్ కమిటీలు**

హైదరాబాద్, జనవరి 12: ఇప్పటికే కార్పొరేషన్ల చైర్మన్లను తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం, వ్యవసాయ మార్కెట్ కమిటీలను కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం 193 వ్యవసాయ మార్కెట్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన కమిటీలే కొనసాగుతున్నాయి. వాటిని తొలగించి కాంగ్రెస్ నేతలతో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

రద్దు సులువు కాదా?
మార్కెట్ కమిటీలను రద్దుపై వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు మొదలుపెట్టినట్టు సమాచారం. అయితే, కార్పొరేషన్ల చైర్మన్లను తొలగించిన మాదిరిగా ఒక్క జీవోతో మార్కెట్ కమిటీలను తొలగించడం సాధ్యం కాదని మార్కెటింగ్ శాఖ వర్గాలు చెప్తున్నాయి. ఈ కమిటీలను తొలగించాలంటే ప్రస్తుతం అమలులో ఉన్న మార్కెటింగ్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. ఇందుకు క్యాబినెట్ అనుమతితోపాటు అసెంబ్లీ ఆమోదం పొందాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీల చట్టంలో పలు మార్పులు చేసింది. మార్కెట్ కమిటీల పదవీ కాలాన్ని మూడేండ్ల నుంచి



ఏడాదికి కుదించింది. డైరెక్టర్ల సంఖ్యను 18కి పెంచింది. చైర్మన్ పదవీ కాలాన్ని రెండేండ్లుగా నిర్ణయించింది. ఆ తర్వాత ఆరు నెలల చొప్పున రెండుసార్లు పదవీకాలాన్ని పొడిగించుకొనే అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం కమిటీలను రద్దు చేయాలంటే ఏదో ఒక అంశంతో చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అంతేగానీ నేరుగా రద్దు చేసే అవకాశం లేదని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్తుందనేది ఆసక్తిగా మారింది.

# తెలంగాణ హక్కుల సాధనలో రాజీపడం

**మీడియాతో మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి**

హైదరాబాద్, జనవరి 12 : తెలంగాణ హక్కుల సాధనలో బీఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు ఎప్పటికీ రాజీపడబోరని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అందించిన కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోవడాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనలో బాధితులకు ఏ పథకమైనా నేరుగా ఆన్‌లైన్ ద్వారానే అందించామని గుర్తుచేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకులు రాలేదని చెప్పారు. కాంగ్రెస్ వచ్చీరాగానే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు.
డిసెంబర్ 9నే రైతుబంధు, రైతుబీమాపై స్పష్టత ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. నేటికీ వాటి అమలుపై సరైన చర్చ పెట్టలేదని ఆరోపించారు. ప్రజాపాలన దరఖాస్తులు రోడ్లపై పారేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ లోపాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టుదలతో ఉన్నట్టు చెప్పారు. ప్రజల ఆకాంక్షలే తమకు ముఖ్యమని, కేసీఆర్ ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని పేర్కొన్నారు. అయితే, కొత్త ప్రభుత్వం స్థిరపడేందుకు కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ సూచించినట్టు గుర్తుచేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమావేశాల్లో వచ్చే అభిప్రాయాలను నేరుగా కేసీఆర్‌కు పంపుతున్నామని, ప్రధాన సమస్యలు, కొత్త అంశాలపై కేసీఆర్ కార్యకర్తలకు ఫోన్ చేసి ఆరా తీస్తున్నారని జగదీశ్‌రెడ్డి తెలిపారు.
ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలొస్తాయి
వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్నిస్థానాల్లో గెలుస్తుందని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. వరసగా ఆయా పార్లమెంట్ స్థానాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి.. పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలనే ధీమా కార్యకర్తల్లో కనిపిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాళాకోరు విధానాలే తమకు కలిసి వస్తాయనే నమ్మకం కార్యకర్తల్లో ఉన్నదని చెప్పారు. అభ్యర్థుల ఎంపికపై అన్ని కోణాల్లో సమాలోచనలు చేస్తున్నామని వెల్లడించారు. అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తారని పేర్కొన్నారు. తమకు ప్రజలు అప్పగించిన ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్న భౌతిక దాడులు, ప్రోటోకాల్ సమస్యలపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో లీగల్ కమిటీలు వేస్తున్నట్టు తెలిపారు. తప్పుడు కేసుల్లో బాధితులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎంపీలుగా తాము పార్లమెంటులో విభజన సమస్యలపై నిరంతరం పార్లమెంటులో కొట్లాడామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ సమస్యలపై ఎన్నడూ మాట్లాడలేదని గుర్తుచేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హకు బీఆర్ఎస్‌కే ఉన్నదని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, గాదరి కిశోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఢిల్లీకి సీఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
ఎమ్మెల్యే, గవర్నర్ కోటాల్లో ఎమ్మెల్సీల ఎంపికతోపాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించడానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీ వెళ్లారు. శనివారం ఉదయం పార్టీ పెద్దలతో కీలక అంశాలపై చర్చించనున్నారు. ఈ నెల 15న రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన నేపథ్యంలో ఆలోపే ఎమ్మెల్సీల భర్తీపై పార్టీ పెద్దలతో చర్చించి ప్రకటించనున్నారు. శనివారం

ఉదయం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో తుదివిడతగా చర్చించి, ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలు, నామినేటెడ్ పోస్టుల ఆశావహుల పేర్లను ప్రకటించనున్నారు. కాగా, తన ఢిల్లీ పర్యటన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్టు తెలిసింది. కొందరు ఆశావాహులు నామినేటెడ్ పదవుల కోసం రేవంత్ ఢిల్లీలో ఉన్న సమయంలో అక్కడికి వెళ్లిమరీ లాబీయింగ్ చేస్తుండటంతో ఈ ఆదేశాలు ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

19న 'హలోలండన్'కు
సీఎం రేవంత్ ఈ నెల 19న బ్రిటన్‌లో జరుగనున్న 'హలో లం డన్' కార్యక్రమానికి హాజరుకానున్నారు. హెస్టన్ హైడ్ హెూటల్‌లో సాయంత్రం 6.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు తెలంగాణ డయాస్పోరా ఆర్గనైజేషన్స్ కోఆర్డినేటర్ గంపా వేణుగోపాల్ తెలిపారు.

**ఎయిర్‌పోర్టులో రూ.6కోట్ల విలువైన**

# వజ్రాలు పట్టివేత

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.6కోట్ల విలువైన వజ్రాలు, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం%ొా%.హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు దుబాయ్ వెళ్లేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చారు. వారి ప్రవర్తనపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చాక్లెట్ కవర్లలో ప్రత్యేకంగా ప్యాక్ చేసిన రూ.6 కోట్ల విలువైన డైమండ్స్, రూ. 9.83 లక్షల విదేశీ కరెన్సీ, రూ.లక్ష నగదు గుర్తించారు. సరైన ఆధారాలు లేకపోవడంతో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

**ఒక్క టెస్టుతో 18**

# క్యాన్సర్ల గుర్తింపు

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
: క్యాన్సర్ నిర్ధారణలో శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. 18 రకాల క్యాన్సర్‌లను ప్రారంభ దశలోనే గుర్తించే కొత్త డీఎన్ఏ పరీక్షను అభివృద్ధి చేశారు. ఇది వైద్య చరిత్రలో గొప్ప విప్లవంగా వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ పరీక్ష క్యాన్సర్ స్క్రీనింగ్‌లో కొత్త శకానికి నాంది పలుకుతుందని అంటున్నారు. ప్రత్యేకించి క్యాన్సర్లలో లింగ నిర్దిష్ట వ్యత్యాసాలను గుర్తించే విషయంలో ఆశాజనకంగా ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.
ఈ పరీక్ష అత్యంత కచ్చితమైన, బహుళ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షకు మార్గం సుగమం చేస్తుందని చెప్పారు. పురుషులలో 93% శాతం, మహిళల్లో 84% శాతం క్యాన్సర్లను గుర్తించడం జరిగిందని, ఆ పరీక్షల్లో 99% కచ్చితమైన ఫలితాలు వెలువడ్డాయని శాస్త్రవేత్తలు బీఎంజే ఆంకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆరుగురిలో ఒకరు క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):**
భవిష్యత్తు తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించేందుకు కృషిచేయాలని అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ కోరారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.
ప్లాస్టిక్ వ్యర్థాలతో పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని విధిగా తగ్గించాలని పిలుపునిచ్చారు. తన కార్యాలయంతో పాటు నివాసంలోనూ వీలైనంతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించనున్నట్టు శు క్రవారం విడుదల చేసిన ఓ వీడి యో సందేశంలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదు..!

గెలుపులు సహజం. ఈరోజు మనం ఒడిపోయాము అని నిరాశ చెందాల్సిన అవసరం లేదు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్నికరపత్రంలా మాట్లాడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయించారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య తీర్చింది నిజం కాదా!. ఇంటింటికీ మంచి నీళ్ళు ఇచ్చింది నిజం కాదా!.. పదేండ్లల్లో చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే, కళ్ళు లేని కబోదిలా కాంగ్రెస్ పార్టీ వ్యహారిస్తుంది. ఇప్పుడే ట్రైలర్ స్టార్ట్ అయింది, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాగానే అసలు సినిమా స్టార్ట్ అవుతుందని" కేటీఆర్ అన్నారు.

**రిటైర్డ్ ఐఏఎస్ ఇంటిని కాజేసే కుట్ర**

# ఐపీఎస్ నవీన్‌కుమార్ అరెస్టు

చేయాలని కోరగా సాంబశివరావు నిరాకరించాడు. అదే ఇంట్లో ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్ కూడా అక్రమంగా నివాసం ఉంటున్నట్లు తెలుసుకున్న భన్వర్ లాల్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో సాంబశివరావు, నవీన్‌కుమార్ కలిసి ఫోర్జరీ సంతకాలతో ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్లు తయారు చేసి.. భన్వర్‌లాల్ కుటుంబ సభ్యులకు లీగల్ నోటీస్ పంపించారు. దీంతో తమ ఇంటిని సొంతం చేసుకునేందుకు సాంబశివరావు, నవీన్ కుమార్ ప్రయత్నించారంటూ గత డిసెంబర్ 17న భన్వర్ లాల్ సతీమణి మణిలాల్ సిటీ సీసీఎస్ పోలీసులకు కంప్లయింట్ చేశారు.ఈ కేసులో నవీన్‌కుమార్‌ను సిటీ సీసీఎస్ పోలీసులు డిసెంబర్ 28వ తేదీ బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌కు తరలించి సాయంత్రం వరకు విచారించారు. అనంతరం 41ఏ సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చి పంపించేశారు. విచారణలో కబ్జా చేసేందుకు ప్రయత్నించినట్లు తేలడంతో ఐపీఎస్ నవీన్‌కుమార్ ఈ రోజు అదుపులోకి తీసుకున్నారు.

# వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి.

## - ఎమ్మెల్యే విజయరమణ రావు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 12, అక్షరం న్యూస్.**

యువత స్వామి వివేకానందుని ఆశయాలను కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం ప్రపంచ మేధావి, మహనీయుడు స్వామి వివేకానందుని 162 వ జయంతిని పురస్కరించుకొని మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ యువతకు మార్గదర్శకుడు, భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడినీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువతకు స్ఫూర్తిదాయకుడు వివేకానందుని బోధనలు యువత ఆచరిస్తూ సన్మార్గంలో నడుచుకోవాలని అన్నారు. వివేకానందుని బోధనలకు సంబంధించిన పుస్తకములను విద్యార్థినిలు అందజేశారు. అనంతరం సామల రాజేంద్రప్రసాద్ తో పాటు శివాలయం అర్చకులు వడ్లకొండ మహేష్, వడ్లకొండ రమేష్ లు విజయ రమణారావు ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీ నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, శ్రీవాణి విద్యాసంస్థలు చైర్మన్ రేకులపల్లి శశాంక్, కాంగ్రెస్



నాయకులు దన్నాయాక్, దామోదర్ రావు, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లెపల్లి జానీ, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, పెందోట వెంకటేశ్వర్లు, దూడం లింగమూర్తి, జూపాక కుమారస్వామి, దూడం ఆంజనేయులు, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బండారి ఆంజనేయులు, శ్రీవాణి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# బాల కార్మికుల నిర్మూలనకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -12 అక్షరం న్యూస్**



బాల కార్మికుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డి.సి.పి.యు.) ద్వారా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో జనవరి ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 10వ విడత కార్యక్రమంపై, గతంలో చేపట్టిన ముస్కాన్ కార్యక్రమం వివరాలను జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లాచైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కమలాకర్ లు వివరించారు. 2018 నుండి ఇప్పటి వరకు దాదాపు 329 మంది పిల్లలను, జనవరి 1 నుండి 12 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ లో 16 మందిని రెస్క్యూ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల కార్మికులను వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించడానికి అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడాలని తెలిపారు.జిల్లాలో బాల కార్మికులు పని చేస్తున్న హాట్ స్పాట్స్ లను ముందుగా గుర్తించాలని, ఎక్కువగా మన దగ్గర ఒరిస్సా, ఛత్తీస్గఢ్, వెస్ట్ బెంగాల్ నుండి కార్మీకులు వాళ్ళ పిల్లలను తీసుకొని వస్తారని, వీరు పనిచేసే ప్రదేశాలలో, నివాసం ఉండే ప్రాంతంలో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ముందుగానే ఇటువంటి వారిని గుర్తించి శాఖల వారీగా మండల, డివిజన్ వారీగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఎక్కడ సమస్య వచ్చే అవకాశం ఉన్నది ముందుగానే గమనించి ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.బాల కార్మికులను గుర్తించిన తర్వాత బృందంతో రెస్క్యూ చేయడానికి వెళ్ళినప్పుడు ఒక మహిళా సభ్యురాలు, పోలీస్ అధికారి బృందంలో ఉండే విధంగా చూసుకోవాలని, వారి భాషలోనే మాట్లాడి ఒప్పించగలగాలని, గుర్తించిన చిన్నారుల ఫోటో, వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు, డాక్యుమెంటేషన్ పకడ్బందీగా చేయాలని, బాల కార్మికులను తిరిగి కుటుంబానికి అప్పగించే సమయంలో తల్లిదండ్రులతో పాటు, చిన్నారులను కౌన్సిలింగ్ చేసి పూర్తి వివరాలను రాబట్టాలని, కుటుంబ పరిస్థితులను నిశితంగా పరిశీలించి మళ్ళీ సమస్య పునరావృతం కాదని భావించినప్పుడు అప్పగించాలని, లేకుంటే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని, ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించే విధంగా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానంగా ఇటుక బట్టీలు, హోటల్లు మెకానిక్ షాప్ లు, మిల్లులు, మొదలైన చోట తనిఖీలు చేపడుతూ, పనుల్లో నియమించిన బాల కార్మికులను రక్షించి, యజమానులపై చర్యలు తీసుకుంటూ బాలల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. విద్యా శాఖ సహకారంతో పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, అదేవిధంగా వైద్యారోగ్యశాఖ సహకారంతో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి బాల కార్మికులను గుర్తించి రక్షించిన అనంతరం వారిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ట్రాకింగ్ చేస్తూ మళ్ళీ బాల కార్మికులుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులతో వెట్టి చాకిరి చేయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం చిన్నారులను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయుటకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ శ్రీధర్, సి.ఐ. బి.అనిల్, మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఇంటర్ మీడియెట్ జిల్లా అధికారి కల్పన, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఈ.డి. ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన చారీ, డి.ఎస్.సి. డి.ఓ. నాగలైశ్వర్, డి.వై.ఎస్.ఓ. సురేష్, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, ఇతర జిల్లా, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12 (అక్షరం న్యూస్):**

మకర సంక్రాంతి సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో జరిగే జాతర బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో వెలసిన వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు పరిశీలించారు.క్యూ లైన్లు, కోనేరు, బస్సు పార్కింగ్, రవాణా సౌకర్యం, చలువ పందిళ్లు పరిశీలించి, ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఈఓ కిషన్ రావుకు సూచించారు. జాతరలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఎంపీడీవో భాస్కర్ అదనపు కలెక్టర్ కు వివరించారు.జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం తలెత్తకుండా దేవస్థానం తరుపున అన్ని ఏర్పాట్లు చేశామని ఈఓ కిషన్ రావు తెలిపారు. శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవి ని దర్శించుకున్న అనంతరం అదనపు కలెక్టర్ కు ఆలయ ఈవో, అర్చకులు శేష వస్త్రాలు స్వామివారి చిత్రపటం, ప్రసాద అందజేసారు. దేవాలయ అర్చకులు ఘనంగా వేద ఆశీర్వచనాలు అందించారు. ఇందులో ఆర్డిఓ రమేష్, ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, ఎం పి ఓ నాగరాజు, అర్చకులు కాంచనపల్లి రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, ఆలయ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 12 అక్షరం న్యూస్:**

బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద స్వామి వివేకానంద 161 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇచ్చినటువంటి సూక్తులు యువతను చాలా ప్రభావితం చేశాయని, బలమే జీవనం బలహీనతే మరణం, యువత మేలుకో లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించొద్దని, ఎగిసిపడే అలలే నాకు ఆదర్శమని పడతాయని కాదు పడి లేచినందుకు అని, మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిగా ఉండాలని వివేకనందుడు అన్నాడని తెలిపాడు .ఈ కార్యక్రమంలో చిలువేరు సంపత్ కుమార్, తోట శ్రీధర్, చిర్లంచ తిరుపతి, పూరేళ్ళ దిలీప్, బైరి రామ్మూర్తి, దాసరి ఆకాష్, కజ్జం రజిత, ఎదునూరి వెంకటేష్, దాసరి కృష్ణ, పిల్లలమర్రి రాములు, కూస వెంకటేష్, బంగారు సతీష్, తిప్పని నరేష్,కొమ్ము రజనీకాంత్, ముష్కే కుమార్, బసపత్రి ప్రశాంత్, కారూపకల శంకర్, మధు సముద్రాల శీను, చలిగంటి రాకేష్, సాయి, లక్ష్మణ్ ,రాజేందర్ తదితర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-12 అక్షరం న్యూస్**

నేటి తరం యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభారత దేశ ఖ్యాతిని, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని నేటి యువత రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మెమోంటోలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీతలు కొండా రవి, ఈదునూరి శంకర్, జిల్లా అధికారులు, యువత, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ కూడలిలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నారగోని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ 52వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఆనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబంలో పుట్టిన ప్రియాంక గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ వంటి ఉక్కు సంకల్పం కలిగిన వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, కొలుగూరి రాజు, మీస మహేష్, కాసగోని బాలకృష్ణ, యువజన అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు రెడ్డి, గడ్డం శివ, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్, అసెంబ్లీ కార్యదర్శి ఆదరి రాజేందర్, ముల్కనూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడి కందుల రాజు, నాయకులు అరుకాల సాగర్, రచ్చ వినయ్, ఎలబాక సురేష్, ఓగాలబోయిన రాజు, అల్లెపు మహేందర్, రంగు మణిదీప్, సందీప్, అలెపు శ్రీను, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, జక్కుల అనిల్, మహమ్మద్ కైసర్, కున ప్రశాంత్, గుడి కందుల వంశీకృష్ణ, అరుణ్ మేక రాజు, గుగులోత్ అఖిల్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కన్నెబోయిన రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానందనీ ఆదర్శంగా తీసుకోవాలి.

## -ఎంపీపీ కందగట్ల కళావతినరహరి.



**వరంగల్ జిల్లా /సంగెం /జనవరి 12/అక్షరం న్యూస్.**

సంగెంమండలం కుంటపల్లి గ్రామంలో స్వామివివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వేంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కందగట్ల కళావతి విచ్చేసి స్వామివివేకంద చిత్రపటానికి పులా మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వామి వివేకానందుని బోధనలు యువకులుఅనుసరించాలి అన్నారు. ఆయన గొప్ప సంఘసంస్కర్త, దేశభక్తుడు,ఆయన యువత దేశానికి తనవంతు సహాయం చేయాలని మరియు దేశాన్ని ప్రేమించాలని , ప్రతిపౌరిడిని గౌరవించాలని అన్నారు. అనిఅమె అన్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవాటి వెంకటయ్య, పెల్లి పురుషోత్తం రెడ్డి, ఆర్కే సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ చిర్ర రాజకుమార్ యార బాలకృష్ణ, బొమ్మల శంకర్, బుసాని మొగిలి. చిర్ర మొగిలి, సాంబరాజు,ప్రకాష్, బందాల రమేష్ బాబు,పొడేటి ప్రశాంత్ పోల్గొన్నారు.

# చల్లా పరామర్శ..



**వరంగల్ జిల్లా /సంగెం /జనవరి 12/అక్షరం న్యూస్.**

తిమ్మాపూర్ గ్రామం వాస్తవ్యులు, బి.ఆర్.ఎస్.నాయకులు, సంగెం పి ఏ సి ఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి తండ్రి వేల్పుల చేరాలు ప్రమాదవశాత్తు నిన్న మృతి చెందడం జరిగింది.విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేరాలు గారి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.పరామర్శించిన వారిలో..మండల ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సమాజ సేవకు యువత నడుం బిగించాలి.

## ఎస్సై జన్ను ఆరోగ్యం.



**కరీంనగర్/సైదాపూర్,జనవరి12(అక్షరం న్యూస్):**

సమాజ సేవ కోసం గ్రామాల్లోని యువత నడుం బిగించాలని,స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై జన్ను ఆరోగ్యం పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు.19వ శతాబ్దపు భారతీయ తత్వవేత్త,ఆధ్యాత్మిక నాయకుడు,గొప్ప ఆలోచనపరుడు వక్త,కవి,యువతకు మార్గ నిర్దేశకుడు స్వామి వివేకానందా అని కొనియాడారు.వ్యక్తిత్వ నిర్మాణం,నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం, యువత కలిగి ఉండాలని వివేకానంద తెలిపాడని పేర్కొన్నారు.యువత విద్య జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు సామాజిక బాధ్యతను,కలిగి ఉండాలని అన్నారు.ఒక దేశ బలం,శక్తి,ఆ దేశంలోని యువత చేతుల్లోనే ఉందని వివేకానంద నొక్కి చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయిత రాములు,ఉప సర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి,కోఆప్షన్ సభ్యులు పెసరు అశోక్,కొట్టే వెంకటరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ దోనపాటి రామ్ రెడ్డి ,గ్రామస్తులు పాల్సాని రామ్ రెడ్డి,గుర్రాల రాజిరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

**-317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేస్తాం**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -(అక్షరం న్యూస్):**
కీర్తిశేషులు మంకు రాజయ్య స్మారకార్థం నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ సంబంధించి సిరిసిల్లలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పక్షాన ఉంటుందని ఉపాధ్యాయ సమస్యల పట్ల సానుకూలంగా పరిష్కరించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయని ప్రతినెలా జీతాలు మొదటి వారంలోని ఉపాధ్యాయులందరికీ జమ అవుతాయనీ, 317 జీవో ద్వారా ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులందరికీ న్యాయం చేసే విధంగా తగు పరిష్కారాన్ని రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘం నాయకులు తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో ఉన్న సమస్యల గురించి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లతో వారం రోజుల్లో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారని అన్ని సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. మంకు రాజయ్య సేవలు చిరస్మరణీయమని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామంలో ఒక పాఠశాల కచ్చితంగా ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని అందరికీ ఉచిత విద్య నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టీచర్స్ ప్రీమియర్ లీగ్ జిల్లా అధ్యక్షులు జక్కని నవీన్, గౌరవాధ్యక్షులు శర్మన్ నాయక్ ,భాస్కర్ రెడ్డి,



ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు లెంకల జయకృష్ణ, కొండికొప్పుల రవి, స్టాలిన్, వంగ తిరుపతి, దూస సంతోష్,గుండెల్లి రవీందర్, మల్లికార్జున్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , స్థానిక కౌన్సిలర్లు నాగరాజు, కల్లూరి మధు, రెడ్యా నాయక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు , యేల్ల లక్ష్మీనారాయణ, సత్యనారాయణ గౌడ్ గారు, సూర దేవరాజు, కాముని వనిత ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థను మెరుగుపరిచిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద

### రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి టౌన్ జనవరి 12 అక్షరం న్యూస్**
స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద 19వ శతా బ్దపు భారతీయ తత్వవేత్త ఆధ్యాత్మిక నాయకుడు గొప్ప ఆలోచనా పరుడు వక్త కవి యువతకు మార్గనిర్దేశకుడు ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదక శక్తిగా ఆయన భావించారు అని అన్నారు యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకు రావచ్చని ఆయన నమ్మారు వ్యక్తిత్వ నిర్మాణం నైతిక సమగ్రత బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరం అని నొక్కి వక్కాణించారు అని కొనియాడారు ఆధునిక విద్య ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని ఆయన యువతను ప్రోత్సహించారు అని తెలిపారు విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ స్వావలంబననూ పెంపొందించాలని వాదించారు అని అన్నారు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ తంగేడ రాజేశ్వరరావు కారుకురి సుధాకర్ శివంగారి సతీష్ గుడ్ల సతీష్ పెంజర్ల రాకేష్ వంశీ అభి నవీన్ మధుకర్ శివ శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు

## వివేకానంద విద్యానికేతన్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ జనవరి -(అక్షరం న్యూస్):**
స్థానిక అశోక్ నగర్ వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివేకానందుని బోధనలు గురించి పాఠశాల విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయురాల్లు రంగవల్లికలు, వివేకానందుని వేషధారణలు ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి ,మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో... స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/జనవరి 12 అక్షరం న్యూస్/**
యువజన సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన స్వామి వివేకానంద. జయంతి వేడుకలకు... ముఖ్య అతిథిగా.వన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి పాల్గొని మాట్లాడుతూ. స్వామి వివేకానంద స్ఫూర్తితో.. స్వామి వివేకానంద జీవిత చరిత్రను యువత గడపగడపకు చేరవేయాలని అన్నారు.విశిష్ట అతిథులుగా పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి గిరగాని సుదర్శన్ చిత్రపటానికి పూలమాలవేసి... నివాళులర్పించరు. ఈ సందర్భంగాగిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, దళిత రత్న కల్లేపల్లి ప్రణీదీప్ మాదిగ, ఎర్రబోయిన రాజశేఖర్, పాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉక్కు నరాలు, ఇనుప కండరాలు కలిగిన 100 మంది యువకులు ఉంటే చాలు యావత్ ప్రపంచాన్నే జయించవచ్చు అని చెప్పిన స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలి అన్నారు... స్వామి వివేకానంద పూర్తితో... భారతీయ సాంస్కృతిని ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రపంచానికి తెలియ చేసిన గొప్ప వ్యక్తి అయినటువంటి స్వామి వివేకానందను ఇప్పటి యువత సన్మార్గంలో ప్రయాణించి...భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపాలన్నారు...ఈ కార్యక్రమంలో జనతా యూత్ అధ్యక్షులు శ్రీరామోజు మురళి, ప్రముఖ న్యాయవాది రంగనాథ్, బిసి యువజన నాయకులు గట్టు నాగరాజ్, మొగిలిచర్ల రాము, రాసమల్ల రంజిత్, మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్, యువజన నాయకులు కోమల్ రెడ్డి, పంజాల రాము, బూస శివకుమార్, రాజేందర్, శ్రీరామోజు అంబరీష్, రాజేష్, కోమండ్ల గణేష్, కొండోజు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## దేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద.

### డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్.

**హనుమకొండ/ పరకాల /జనవరి 12, అక్షరం న్యూస్.**

భారతదేశ యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం రోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పరకాల పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని. దేశ నిర్మాణానికి మూల స్తంభంలాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద అనేక ఉత్తేజకర ప్రసంగాలు చేశారని అన్నారు. భారతదేశ యువతలో స్వామి వివేకానంద పలుకులు ఎన్నటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటాయి. 'మీరు బలహీనులమని భావిస్తే బలహీనులే అవుతారు. బలీయ శక్తులమని భావిస్తే బలీయ శక్తులుగానే ఎదుగుతారు. నిరంతర కృషితో ఉన్నత శిఖరాలకు ఎదగండి' అంటూ ఆయన ఆయన ఇచ్చిన స్ఫూర్తి మాటలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన ఆశయాలను, ఆయన చరిత్రను ప్రతి ఒక్క యువత పూర్తిగా అవగాహన చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొజ్జపెళ్ళి సుభాస్, ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, కౌన్సిలర్ బేజ్జంకి పూర్ణచారి, గాజుల సంపత్ కుమార్ ,గాజుల నిరంజన్ ఉపాధ్యక్షులు బాసాని సోమరాజ్ , ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి ,మాజీ చైర్మెన్ మార్త రాజభద్రయ్య ,మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి పంటలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**వరంగల్ జిల్లా/నర్సంపేట మండలం/ జనవరి 12 అక్షరం న్యూస్/**
మండలంలోని బా%శీ%జీపేట మాదన్నపేటగ్రామాలలో మిర్చి పంటలను సందర్శించి రైతులకు జరిగిన పంట నష్టంగూర్చి తెలుసుకునగా ఎకరం మిర్చికి లక్షల రూపాయలు పెట్టుబడి పంటచేను పూతకచ్చే సమయంలో కుచ్చు ఎండు తెగులు బూడిద రంగు కాయ మారి ట్రిప్స్ ఎర్రనల్లి పిందెలు మాడిపోయి చెట్టు ఎండిపోయి పూర్తిగా నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి వారికి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన నర్సంపేట రూరల్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు క్లస్టర్ ఇంచార్జీలు మోతే పద్మనాభ రెడ్డి కట్ల సుదర్శన్ రెడ్డి కడారి కుమార స్వామి. ఈ కార్యక్రమంలో రైతులు కట్ల సంపత్ రెడ్డి పిట్టల బిక్షపతి అజ్మీర సాంబయ్య దార్ణం కనకయ్య ఆరెల్లి మల్లికార్జున్ ఆరేళ్ల కుమార్ స్వామి దార్ణం చంద్రశేఖర్ ఉప్పుల మల్లయ్య ప్రవీణ్ సౌర%శీ% నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మహిళ మృతి



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/జనవరి 12 (అక్షరం న్యూస్)**
గంగారం మండలంలోని బుర్క గుంపు చెందిన కల్తి చొక్కామ్మ భర్త గా దయ్య 55 అనారోగ్యం తో శుక్రవారం ఉదయం 11 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## ఎస్ ఐ చక్రపాణిని అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్



**జ్యోతి నగర్ జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ నుండి ఎస్ ఐ గా పదోన్నతి పొందిన చక్రపాణిని రామగుండం పోలీస్ కమిషనర్ రేమో రాజేశ్వరి అభినందించారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఎస్ ఐ చక్రపాణి కి పోలీస్ బ్యాడ్జి ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. పదోన్నతులతో మరింత బాధ్యత పెరుగుతుందని ప్రజలకు సేవలందిస్తూ డ్యూటీలో కొనసాగాలని అన్నారు. ఏఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి లభించడం పట్ల రామగుండం సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్సై జీవన్ ఇతర పోలీసులు అభినందించారు

## భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన యువస్ఫూర్తి వివేకనంద

**-ఘనంగా స్వామి వివేకానంద 161వ జయంతి..**

**-రక్తదానం చేసిన ఏబివిపి కార్యకర్తలు**

**పెద్దపల్లి టౌన్ జనవరి 12 అక్షరం న్యూస్**
ప్రపంచ మహాసభలో వివేకానందుడు చేసిన ప్రససంగం చరిత్రలో నిలిచిపోయిందని, ఆయన ప్రసంగంతో విశ్వమంతా భారత కీర్తి వ్యాప్తి చెందినదని అని అప్పటి నుండి ఇప్పటివరకు యావత్ జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత వివేకనందకు దక్కిందని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ 19వ శతాబ్దపు భారతీయ తత్వవేత్త ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు వక్త కవి యువతకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదకశక్తిగా ఆయన భావించారని తెలిపారు యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకురావచ్చని నమ్మిన దేశభక్తుడని వివరించారు వ్యక్తిత్వ నిర్మాణం నైతిక సమగ్రత బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమనే విషయాన్ని బలంగా ప్రచారం చేసిన దార్శనికుడన్నారు ఆధునిక విద్య ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని యువతను ప్రోత్సహించారని అభిప్రాయపడ్డారు విద్యావ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ స్వావలంబననూ పెంపొందించాలని వాదించిన ధీశాలిగా అభివర్ణించారు వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశంకోసం పని చేయాలని బండి రాజశేఖర్ అన్నారు అంతకుముందు గాయత్రి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగచంద్ర అజయ్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ జిల్లా ఎస్ఎఫ్డి కన్వీనర్ విష్ణుభక్తుల రిషి నగర కార్యదర్శి శ్రీనివాస్ నాయకులు సిద్దు విష్ణు సాయి మధుకర్ శ్యామ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు




## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 12 అక్షరం న్యూస్:**
ఆర్జి-3 సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద (161)వ జయంతి సందర్భంగా శ్రీ వివేకానంద ఈశ్వర కృప వృద్ధాశ్రమం వీర్లపల్లి గ్రామంలో శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్జీ -3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పి.టి స్వామి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మాధవ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద అసోసియేషన్ అధ్యక్షులు తక్కల్ల రాములు, ఉపాధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులిపాక రాజన్న, కార్యవర్గ సభ్యులు సుధాకర్, బైరం సదానందం, గోపాల్, పొన్నం సాదయ్య, మోరే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### వ్యవస్థాపక అధ్యక్షులు మేరుగు శివకోటి యాదవ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 12 అక్షరం న్యూస్/**
నేటి యువతకు ఆదర్శం, భారతదేశపు గొప్పతనాన్ని ప్రపంచ నలుధిశలకు చాటి చెప్పిన,తన బోధనల ద్వారా ఎంతోమంది మహనీయులలో స్ఫూర్తిని నింపిన,ఆధ్యాత్మికవేత్త మహనీయుడు స్వామి వివేకానందుడునేడు కొంతమంది యువత చిన్న చిన్న సమస్యలను, వైఫల్యాలను ఎదుర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడడం,డ్రగ్స్ కి బానిసలుగా మారడం బాధాకరం.ప్రతి ఒక్కరు వివేకానందుడి సందేశాలను చదివి ఆచరిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది,అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు.స్వామి వివేకానందుడి ఆలోచనల స్ఫూర్తితో" యువసేన ఫౌండేషన్" ముందుకు నడుస్తుందని యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు శివకోటి యాదవ్ అన్నారు "స్వామి వివేకానంద 162 వ జయంతి" సందర్భంగా "జాతీయ యువజన దినోత్సవాన్ని" పురస్కరించుకొనిలి నర్సంపేట పట్టణంలో లిప్రజాసేవయే లక్ష్యంగా నియోజవర్గ నాయకులు మేరుగు. శివకోటి యాదవ్ "యువసేన ఫౌండేషన్"ను స్థాపించడం జరిగింది.లిఅలాగే ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని,భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ నలుదిశల చాటి చెప్పిన, ఎంతోమంది మహనీయులకు స్ఫూర్తినిచ్చిన, ఆధ్యాత్మికవేత్త మహనీయుడు స్వామి వివేకానందుడు అని అన్నారు.నేడు యువత చిన్న చిన్న సమస్యలు ,వైఫల్యంలకి మనస్థాపం చెంది ఎదుర్కోలేక ఆత్మహత్యలకు పాల్పడడం,డ్రగ్స్ కి బానిసలుగా మారడం బాధాకరమన్నారు.ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుడి సందేశాలను చదివి ఆచరిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అలాగే వివేకానందుని ఆలోచనల స్ఫూర్తితో యువసేన ఫౌండేషన్ ముందుకు నడుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు,కోశాధికారి వంగ మధు,ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొబ్బ పృధ్విరాజ్,ఎలబోయిన డేవిడ్, ఆళకుంట నాగులు,మాదారపు కృష్ణ, గాండ్ల అరుణ్,సెక్రటరీలు పోశాల కార్తీక్, కొమ్ము రంజిత్,ఫౌండేషన్ సభ్యులు సంపంగి సాయికుమార్,జమీర్, అఖిల్,అజయ్,ప్రశాంత్భాస్కర్,రాంబాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి శానిటరీ ఇన్స్పెక్టర్ మృతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 12 అక్షరం న్యూస్:**
సెంటినర్ కాలనీ కి చెందిన సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఆర్ ఆంజనేయులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్జీ-3 డివిజన్ సివిల్ విభాగంలో ఆయన పనిచేస్తున్నాడు. సీటు-191 క్వాటర్ లో నివాసం ఉండే ఇతను గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో గోదావరిఖని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన భార్య బోడ పద్మ రత్నాపూర్ వార్డు సభ్యురాలు. ఈయన అంత్యక్రియలు కోదాడ ప్రాంతంలోని ఆయన స్వగ్రామంలో నిర్వహించారు. కరోనా సమయంలో కాలనీలో ఈయన ఎన్నో సేవలు అందించారు. ఈయన మృతి పట్ల ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి, సివిల్ డీజీఎం పివిఎన్ పద్మరాజు, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,ఎంపీటీసీ ధర్ముల రాజ సంపత్,స్థానిక యూనియన్ నాయకులు మిర్యాల రాజీరెడ్డి, నాగేల్లి సాంబయ్య, బత్తుల రమేష్, అల్లే%శీ%కి. రామారావు, ఎండీ. రహీముద్దీన్, డివైపీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి సివిల్ సూపర్వైజర్లు బెల్లం శ్రీనివాస్,ఎండీ. యాకుబ్ పాషా,అశోక్, సివిల్ కాంట్రాక్టర్ మాటేటి మధునయ్య తదితరులు సంతాపం వెలబుచ్చారు.


## ఖానాపూర్‌లో స్వామి వివేకానంద జయంతి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 12/ అక్షరం న్యూస్ : స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఖానాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకే ప్రజాభవన్ అంకితం...

- మణుగూరులో జరిగే ప్రజాభవన్ ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులే
- పినపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాధం



భద్రాద్రి కొత్తగూడెం, పినపాక,జనవరి 12( అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా ప్రభుత్వం పరిడవిల్లుతోందని, ప్రజల సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ పనిచేస్తోందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాధం అన్నారు. 13 వ తారీఖున ప్రజల సంక్షేమము అభివృద్ధికి చిరునామాగా మారనున్న మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ ప్రజలందరూ హాజరై కార్యక్రమంని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాపు చూపు సజీవం..!

- మరణించినా..మరో ఇద్దరికి వెలుగులు.
- తండ్రి నేత్రాలను దానం చేసిన జర్నలిస్ట్ రాము.
- కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం
- ఘనంగా నివాళులర్పించిన అన్ని వర్గాలు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:

బాపు మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉందని,తండ్రి నేత్రాలను మట్టిలో,నిప్పులో కలిసిపోకుండా..మరో ఇద్దరికి వెలుగులు పంచడానికి జర్నలిస్ట్ జెట్టి రాము కుటుంబం తండ్రి నేత్రాలను దానం చేసి ఆదర్శనీయమైన నిర్ణయం తీసుకుందని పలువురు కొనియాడారు. గోదావరిఖని గాంధీ నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు జెట్టి మల్లయ్య (75) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులు మల్లయ్య నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి వాసు విజ్ఞప్తి మేరకు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని శుక్రవారం వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాత మల్లయ్య సంస్మరణ సభను నిర్వహించారు ముందుగా నేత్రదాత మల్లయ్యకు ఘనంగా నివాళులర్పించారు. కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ప్రతినిధి కే.ఎస్.వాసు మాట్లాడుతూ మల్లయ్య మరణించినా,మరొకరి దేహంలో ఆయన చూపు సజీవంగా ఈ లోకాన్ని చూస్తుందని, దుఃఖంలో కూడా నేత్రదానం చేయడానికి స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులు అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.నేత్ర, అవయవ,శరీర దానంపై అవగాహన కల్పించారు.అనంతరం సానా రామకృష్ణ రెడ్డి చేతుల మీదుగా సదాశయ అభినందన పత్రాన్ని నేత్రదాత కుమారుడు, కోడలు జెట్టి రాము-లక్ష్మీ, చిన్న కుమారుడు, కోడలు బాలకృష్ణ-కావేరికి అందజేశారు.

## నేత్రదాత ఓబీ కార్మికుడు ఆదర్శనీయం

- నేత్రదానం చేసిన ఓబీ కార్మికుడు.
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:

ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించి ఆదర్శంగా నిలిచాడు రామగిరి మండలం పెద్దంపేట్ గ్రామానికి చెందిన చింతపట్ల రాజయ్య. ప్రైవేట్ ఓబీ కాంట్రాక్టు కార్మికుడిగా పని చెసే రాజయ్య(55) గుండెపోటుతో మృతి చెందాడు. రాజయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరు అంధులకు చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో,వారుదుఃఖంలో కూడా రాజయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు.దింతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్) లోని ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ రఘు ఆధ్వర్యంలో రాజయ్య నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. నేత్రదానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన నేత్రదాత కొడుకు, కోడలు సంజీవ్-శ్వేత, కూతుళ్లు-అల్లుళ్లు బుద్ధర్తి వందన-వెంకటేష్, ముదం సంఘవి-శ్రీనివాస్ ను సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి, సదాశయ సలహాదారులు నూక రమేష్, జిల్లా అధ్యక్షుడు భీష్మచారి, ప్రతినిధులు చంద్రమౌళి, వాసు తదితరులు అభినందించారు.

# సకాలంలో కేంద్రం నిధులిస్తున్నా పనుల్లో జాప్యం చేస్తారా..?

- ఎన్ హెచ్ అధికారులు, కాంట్రాక్టర్లపై బండి సంజయ్ ఫైర్
- ఇందుర్తి -సుందరగిరి, ఇందుర్తి-హుస్నాబాద్ రోడ్డు విస్తరణ పనులను సందర్శించిన బండి
- మార్చిలోపు విస్తరణ పనులను పూర్తి చేయాల్సిందేని అధికారులకు ఆదేశం
- కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్





కరీంనగర్/చిగురుమామిడి/ జనవరి 12 (అక్షరం న్యూస్)

'కేంద్ర ప్రభుత్వం కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధుల కింద (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) తెలంగాణకు రూ.600 కోట్లు మంజూరు చేయిస్తే కేంద్రాన్ని ఒప్పించి మెప్పించి ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే రూ.219 కోట్లు తీసుకొచ్చి రహదారుల విస్తరణ పనులు చేయిస్తున్నా%ా% కానీ ఏనాడూ మీరు కనీసం థ్యాంక్స్ చెప్పలే. ఒక్క బొకే కూడా ఇవ్వలే. మీ దృష్టిలో కమీషన్లు తీసుకునేటోళ్లే మంచోళు. పైసా తీసుకోకుండా జనం కోసం కష్టపడే నాలోంటోళ్లంటే మీకు పట్టదు. బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోయినా పనులు చేస్తారు%ా% కేంద్రం సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నా పనులు చేయరు. ఎందుకంటే పనులు పూర్తయితే కేంద్రానికి పేరొస్తుందనే అక్కసుతో బీఆర్ఎస్ నేతలు బెదిరిస్తే భయపడి పనులు చేయరు. ఇదేనా పద్దతి? ప్రజల కోసం ఇంత కష్టపడుతుంటే మీరు చూపే క్రుతజత ఇదేనా?" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అధికారులు, కాంట్రాక్టర్లపై మండిపడ్డారు. శుక్రవారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఇందుర్తికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ఇందుర్తి-సుందరగిరి, ఇందుర్తి-హుస్నాబాద్ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఇందుర్తి-సుందరగిరి పనుల్లో జరుగుతున్న జాప్యం ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానికులు పనుల తీరులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించడంతో వెంటనే సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను పిలిచి పైవిధంగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేసిన బండి సంజయ్ కుమార్ వచ్చే మార్చి నెలాఖరులోగా రహదారి విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం రూ.24 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇందుర్తి-హుస్నాబాద్ విస్తరణ పనులను పరిశీలించిన బండి సంజయ్ ఆయా పనులను సైతం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాల్సిందేనని, జాప్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వారి వెంట బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, యువర్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంపత్, మండల ఉపాధ్యక్షులు పోలోజు సంతోష్, పైడిపల్లి శ్రీనివాస్, కూన సంతోష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదల కష్టాలను దూరం చేస్తున్న మోదీ సర్కార్

- వికసిత్ భారత సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించిన ఎంపీ బండి సంజయ్ కుమార్
- కేంద్ర సంక్షేమాలవల్ల కలుగుతున్న ప్రయోజనాలను వివరించిన అధికారులు
- ఇందుర్తి గ్రామం లో వికసిత్ భారత్ లో పాల్గొన్న బండి సంజయ్



కరీంనగర్/చిగురుమామిడి/జనవరి12 (అక్షరం న్యూస్)

మీకు జీవన జ్యోతి, సురక్షా భీమా పథకాల గురించి తెలుసా?.... మీలో ఎంతమందికి ఆయుష్మాన్ భారత్ కార్డులున్నాయి?...మీకు ఉపాధి హామీ పథకం కింద పైసలన్నీ సకాలంలో వస్తున్నాయా?.... ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారా?...రేషన్ బియ్యం ఎంతమందికి వస్తున్నాయి? వాటికి డబ్బులెవరు చెల్లిస్తున్నారో మీకు తెలుసా?...మీరు పొలాల్లో వాడే యూరియా బస్తా వాస్తవ ధర ఎంత? మీరు చెల్లించేది ఎంత? మిగిలిన సబ్సిడీ అంతా ఎవరు భరిస్తున్నారో తెలుసా?....

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర"లో పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ గ్రామస్తులను ఉద్దేశించి అడిగిన ప్రశ్నలివి%ా% తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఏ మేరకు అవగాహన ఉంది? ఎంత మంది ఆ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారనే అంశంపై ఆరా తీశారు%ా% కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలందరికీ అందుతున్నాయా? లేదా? అని తెలుసుకోవడంతోపాటు అర్హులైన పేదలందరికీ వాటి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. పేద కుటుంబం నుండి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి అని, అందుకే వారి కోసమే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే%ా%.జీవన్ జ్యోతి, సురక్షా బీమా పేరుతో మోదీ ప్రభుత్వం బీమా పథకాలు ప్రవేశపెట్టింది. ప్రతిరోజు ఒక్కో కుటుంబం రూపాయిన్నర చొప్పున ఏడాది రూ.450లు కడితే.. ఏదైనా కారణంవల్ల చనిపోతే మీ కుటుంబానికి రూ.4 లక్షలదాకా ఆర్దిక సాయం అందుతుంది. అటల్ పెన్షన్ యోజన పేరుతో స్కీం ఉంది. ఇందులో చేరితే వృద్దాప్యంలో నెల నెలా ఆర్దిక సాయం అందుతుంది. ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఉచితంగా వైద్య చికిత్స చేస్తారు. ఇట్లాంటి స్కీంలు ఉన్నాయనే విషయాన్ని చాలా మందికి తెలియదు. అందుకే అందరికీ అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా వికసిత్ సంకల్ప భారత్ యాత్ర కార్యక్రమాన్ని ఊరూరా నిర్వహిస్తున్నాం. ఒకప్పుడు క్షయ వ్యాధి అంటే భయపడిపోయేవాళ్లు. కానీ ఇప్పుడు చికిత్స ఉంది. ఇక్కడే పోశవ్వ క్షయ వ్యాధి నుండి పూర్తిగా కోలుకున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాలి.అట్లాగే రైతులకు మోదీ ప్రభుత్వం ఎంతో సాయం చేస్తూ అండగా నిలబడుతోంది. యూరియా బస్తా అసలు రేటు ఎంతో తెలుసు కదా? 2 వేల 274 రూపాయలు. మీరు చెల్లించేది రూ.274 లు మాత్రమే. మిగిలిన పైసలన్నీ ఎవరు భరిస్తున్నారో తెలుసా?... మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంటే ఒక్క ఎకరానికి 3 బస్తాలు వాడితే.. యూరియా ద్వారానే రూ. 6 వేలు సబ్సిడీ పొందుతున్నారు. అట్లాగే డీఏపీ అసలు ధర రూ. 2,324 లు. మీరు చెల్లించేది రూ.1200లు మాత్రమే. మిగిలిన 11 వందలకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఎకరానికి రెండు బస్తాలు వాడితే రూ.2,200 లకుపైగా సొమ్మును మోదీ ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో చెల్లిస్తోంది. ఈ లెక్కన యూరియా, డీఏపీ పేరుతో ఎకరానికి 8 వేల సబ్సిడీ ఇస్తోంది. ఇది గాకుండా కిసాన్ సమ్మాన్ నిధి కింద ఎకరానికి రూ. 6 వేల నగదు మీ అకౌంట్లో మోదీ ప్రభుత్వం వేస్తోంది. అట్లాగే 2014లో రైతుకు చెల్లించే కనీస మద్దతు ధర ఎంత? రూ.1300లు%ా% ఇప్పుడు ఎంత ఇస్తున్నారు. రూ.2214లు చెల్లిస్తున్నారు. అంటే దాదాపుగా కనీస మద్దతు ధర రెట్టింపు అయ్యింది. దీనిని బట్టి రైతులకు న్యాయం చేస్తున్నదెవరో మీరే ఆలోచించండి. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడకం, డ్రోన్ వినియోగంతో సాగు చేసుకునే పద్దతులన్నీ ఈ కార్యక్రమంలో అధికారులు వివరిస్తున్నారు. ప్రజలంతా అవగాహన కల్పించుకోవాలి.కేంద్రమే ఉచితంగా పేదలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రేషన్ బియ్యం అందిస్తోంది. ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని కల్పిస్తోంది. ఇక్కడున్న వాళ్లలో ఎవరైనా కట్ట (జాతీయ ఉపాధి హామీ పథకం) పనికి పోతున్నారా? ఆ పైసలన్నీ ఎవరిస్తున్నారో మీకు తెలుసా? మీలో ఎవరికైనా జీరో బ్యాలెన్స్ తో బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా? ఆ అకౌంట్లన్నీ ఎవరు తీయించారో తెలుసా?"మొన్నామధ్య దారిలో వెళుతుంటే రోడ్డుపై కంకుల కాల్చుతున్న ఆమె కన్పించింది. వెహికల్ ఆపి మొక్క కంకులు తీసుకున్నా%ా% పైసలివ్వబోతుంటే.. "సార్ ఫోన్ పే చేయండి" అని ఆ మహిళ చెప్పడంతో ఆశ్చర్యపోయా. ఆమెకు పెద్దగా చదువు రాదు.. అయినా డిజిటల్ ద్వారా లావాదేవీలు జరుపుతోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఈరోజు సామాన్యులు కూడా నగదుతో పనిలేకుండా డిజిటల్ లావాదేవీలు జరపగలుగుతున్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం రూపాయి విడుదల చేస్తే లబ్దిదారుడి చేతికి వచ్చే సరికి 15 పైసలే అందేవని, మిగిలిన పైసలన్నీ మధ్య దళారుల జేబుల్లోకి వెళ్లేవని ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధే ఈ విషయాన్ని స్వయంగా చెప్పారు. మోదీ తీసుకున్న విప్లవాత్మక చర్యలవల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం ఇచ్చే ప్రతి పైసా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోకి వెళుతోంది.

### చిన్ననాటి గ్యాస్ కష్టాలు గుర్తు చేసుకున్న బండి సంజయ్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గ్యాస్ కనెక్షన్ల అంశం వచ్చే సరికి బండి సంజయ్ తన చిన్నప్పటి అనుభవాలను, తన మాత్రుమూర్తి, సోదరి పడ్డ కష్టాలను గుర్తు చేసుకున్నారు%ా% "నా చిన్నప్పుడు మా అక్కతో కలిసి పెండ (పేడ) తీసుకొచ్చి గోడకు కొట్టి పిడకలు తయారు చేసే వాళ్లం. ఆ పిడకలు ఎండిన తరువాత వాటిని పొయ్యిలో పెట్టి వెలిగించి వంట చేసే వాళ్లం. ఆ సమయంలో వచ్చే పొగ కష్టాలతో మా అమ్మ పడే బాధలను స్వయంగా చూసిన. ప్రధాని మోదీగారు మహిళలు పడుతున్న వంటింటి కష్టాలను తొలగించేందుకే ఉజ్వల పేరుతో ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించి ఆదుకుంటున్నరు."అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందే స్వరూప, ఎంపిటిసి కోమటిరెడ్డి చంద్రకళ, ఉప సర్పంచ్ తోట సతీష్, ఎంపీడీవో నరసయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఆసీస్ గోలే, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 161 వ జయంతి



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:

బీజేపీ సీనియర్ నాయకుడు మామిడి రాజేష్, ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 161 జయంతి ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వామి వివేకానంద 161జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచ దేశాలలో ఆదరణ కలిగిన గొప్ప వ్యక్తి అని చికాగో దేశంలో వారు ఇచ్చిన సందేశం ప్రపంచ దేశాలు వారికి ఆకర్షితులు అయ్యారని అన్నారు.వివేకానంద ప్రసిద్ధి గాంచిన హిందు యోగి అని అతను ప్రపంచనికి వేదంతము మరియు యోగని పరిచయం చేయడంలో కీలక వ్యక్తి ఆధునిక భారతీయ జాతీయ వాదానికి పితమహుడాని వారు తెలిపారు వివేకానందజయంతి ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటు న్నామని తెలిపారు.బీజేపీ సీనియర్ నాయకుడు మామిడి రాజేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక, నాయకులు కొమ్ము శ్రీనివాస్,గుర్రం సురేష్,మామిడి సంపత్,గాండ్ల స్వరూప,పంగ రవి,మంద శ్రీనివాస్, కుమ్మరి మల్లేష్,కొమిరే లక్ష్మణ్,సల్ల వేణురెడ్డి,అరిగెల శ్రావణ్ గుంద్రతి మల్లయ్య,ఉరగొండ అపర్ణ,ఈర్ల శంకర్ అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడవాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 12/ అక్షరం న్యూస్ :

యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకోని ఖానాపూర్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు పెద్దపులి కిషన్ 60 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూబలమే జీవితం,బలహీనమే మరణం అని చెప్పిన స్వామి వివేకానంద సూక్తులు యువత బలహీనతను అధిగమించి మానసికంగా దృఢంగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని కోనియాడారు. కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, పెద్దపులి శ్రీరామ్, శంకరికుమార్, ఎం.శ్రీకాంత్, బుద్దాల నరేష్, కుర్మ మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 12/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎస్ ఎన్‌డీపీ పనుల గురించి ప్రత్యక్షంగా అధికారులతో కలిసి పర్యటించారు. పంచవటి కాలనీ, ట్రైల్స్, ఎంప్లాయిస్ కాలనీ, పయనీర్ కాలనీ స్పెక్ట్రమ్ విల్లాస్ నెక్నాంపూర్ వరకు పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ బుల్కాపూర్ నాలా నుంచి వస్తున్న మురుగు నీటిని షేక్‌పేట్ నాలాలోకి మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు చొరవతో పని చేసి సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించారు. పందెం వాగుపై రూ.9.5 కోట్లతో నిర్మితమవుతున్న బాక్స్ డ్రైన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, శైలజ, లక్ష్మీనారాయణ, వసంతరావు, నవీన్, పద్మారావు, మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్‌కుమార్, మున్సిపల్, ఎస్ఎన్‌డిపి ఇంజనీరింగ్ అధికారులు, పలు కాలనీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేసిన రెవెన్యూ అధికారులు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 12

(అక్షరం న్యూస్ ) శుక్రవారం మారుతి ఫంక్షన్ హాల్ కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును ఘనంగా సన్మానించిన పులకు అందించిన తాసిల్దార్ బి యా కన్నా రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్

# జెడ్సన్ అబ్రహం పాస్టర్ చే డాక్టర్ రామకృష్ణకి ప్రార్థనలు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్




వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ : గొర్రె కుంట చర్చిలో పాస్టర్ల సదస్సులో భాగంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి ప్రార్థనలు చేశారు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ బరిలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి అనుకూలంగా ఫలితం రావాలని జీసస్ ఆశీస్సులు రామకృష్ణ మీద ఉండాలని సీనియర్ పాస్టర్ల ఆధ్వర్యంలో పాస్టర్ జేడ్సన్ అబ్రహం చే ప్రార్థనలు జరిగాయి.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ క్రైస్తవులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తోడు ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైస్తవులందరికీ మంచి జరుగుతుందని రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని అలాగే ప్రజలు కూడా ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమకి వరంగల్ ఎంపీకి అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుపొందు తానని నేను ప్రజలకు చేసిన సేవలు నన్ను కాపాడుతాయని డాక్టర్ రామకృష్ణ అన్నాడు.

# స్వామి వివేకనంద జయంతి మహొత్సవ వేడుకల్లో పాల్గొన్న గంట రవికుమార్



వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పాపయ్య పేట చమన్ జంక్షన్ లో స్వామి వివేకనంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు గంట రవికుమార్.అనంతరం గంటా రవికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై హిందూ వేదాంత జ్ఞాన జ్యోతిని వెలిగించిన వేకువ కిరణం., హైందవ జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన భరతమాత ఆభరణం., అణువణువునా దేశభక్తిని నింపుకున్న ఆధ్యాత్మిక విస్ఫుకణమని, యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశాడు. అనంతరం కీ:శే: రాయబారపు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంతో కుమారులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహుని దర్శనం కొరకు వచ్చిన యూట్యూబ్ స్టార్స్.....

- ఇక్కడ ముడుపులు కట్టినాక వరుసగా విజయాలను అందుకున్నాం...
- ఈ క్షేత్రంలో ఉన్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని ఒక్కసారి దర్శిస్తే చాలు....



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : కల్పవృక్షనారసింహ సాలగ్రామమూర్తి చూపిస్తున్న మహిమలు ఎన్నో.ఇక్కడ స్వామిని దర్శనం చేసుకొని ముడుపు కడితే అనుకున్న పని జరుగుతుందని తెలుసుకొని గతంలో ఇక్కడకు వచ్చామని, ఎన్నో విజయాలను అనతి కాలంలోనే పొందామని డైరెక్టర్ మరియు లిరిక్ రైటర్ కె కె రాజు అన్నారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఎవరో చెపితే ఇక్కడకు వచ్చామని కానీ ఇక్కడ ముడుపులు చెల్లించిన తరువాతనే ఎన్నో హిట్ సాంగ్స్ ని మా బ్యానర్ లో చేశామని ఒక్కో సాంగ్ కొన్ని మిలియన్ల వ్యూస్ తో ప్రేక్షకుల మనసులు దోచాయని మళ్ళీ ప్రేక్షకుల మన్ననలు పొందే భాగ్యం దొరుకుతుందనే ఆశతో ఇక్కడికి వచ్చామని అన్నారు. నిజంగా ఇక్కడ ఏది కోరితే అది నెరవేరుతుందని సీనియర్ ఆర్టిస్ట్ జయకృష్ణ, హీరోయిన్ శ్రీయదీప్ అన్నారు.మొదటి సారి దర్శనం చేసుకున్నప్పుడు ముడుపులు కట్టామని మాకు చిన్న గుర్తింపు వస్తే చాలు అనుకున్నాం కానీ మేమే స్టార్స్ అవుతామని అనుకోలేదని అన్నారు. ఇక్కడకు రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని, ప్రస్తుతం మేము ఎన్నో సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంటున్నామంటే అది కల్పవృక్ష నారసింహస్వామి లీలగానే భావిస్తున్నామని అన్నారు.సంక్రాతి తరువాత స్వామి వారి పాటనే షూట్ చేసి స్వామివారికి దక్షిణగా ఇస్తామని అన్నారు.కల్పవృక్షనారసింహ సాలగ్రామమూర్తి పై డా. కృష్ణ చైతన్య స్వామి రాసిన పాట మొదటి చరణం చిత్రీకరణ పూర్తిచేయడం జరిగినది. హైదరాబాద్ నుండి వచ్చిన ఈ బృందానికి కల్పవృక్షనారసింహ సాలగ్రామఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మంగళాశాసనములు అందించి నృసింహ రక్ష ను అందించడం జరిగినది ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి కెకె మీడియాస్ అధినేత రాజు, సీనియర్ మరియు జూనియర్ ఆర్టిస్ట్ లు పాల్గొన్నారు.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 12 /అక్షరం న్యూస్ : ముంగిళ్ళలో శాంతి సుమాల పరిమళంతో రంగవల్లుల హారం మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగాసంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

కోడి కూతకు ముందే లేచి ముద్ద మనోహర ముద్దుగుమ్మలు గొబ్బెమ్మలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

తూర్పు తెరపై బాలభానుడు అరుదెంచక ముందే డూ డూ బసవన్నల ఆటలతో, హరిదాసు కీర్తనలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

అంబరాన రంగురంగుల గాలిపటాల అలలతో, పిండి వంటల సువాసనలతో ముక్కారు పంట సిరులు నటింట చేరగా అన్నదాతల చిరునవ్వుతో మకర సంక్రాంతికి స్వాగతం పలకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

భోగిమంటలతో నిసిరాత్రి చీకట్లను పారద్రోలుతూ మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

కోడిపందాల ఎడ్ల పందాల గెలుపు ఈలలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

మన సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయం కలకాలం నిలవాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు.

# మహిళలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ముందుండాలి

**ఘనంగా బండారు తులసి స్మారక ముగ్గుల పోటీలు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్: పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలో బండారు తులసి స్మారక ఏడవ సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో వైభవంగా జరిగాయి. ఈ పోటీలలో ముగ్గులు వేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రముఖ వైద్యురాలు సరోజినీ , క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమ రౌతు. సమతా ప్రముఖ న్యాయవాది కే శుభశ్రీ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ముందుకు సాగాలనికోరారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలను, విజేతలుగా గెలుపొందిన వారికి వారు అభినందనలు తెలియజేశారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే లక్ష్మి, ఏ వినిలా రాణి, పి సునీత వ్యవహరించారు. మొదటి బహుమతితేజస్వి, హేమ, మూడవ బహుమతి శ్వేతా గెలుచుకున్నారు. వీరితోపాటు మరో నాలుగు స్పెషల్ ప్రైజులు, మరో 10 కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు గాదే మాధవరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, డి లక్ష్మి, జి జీవనజ్యోతి, ఎం సుబ్బలక్ష్మి తోపాటు బండారు సరస్వతి, చంద్రలేఖ, జి పద్మావతి, సిహెచ్ విశాల, కే స్వరూప, సిహెచ్ మంజుల, పి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలో భద్రాద్రి వాసి

**కథా పఠనం లో ప్రతిభ కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భద్రాచలం పట్టణం నుంచి యర్రంశెట్టి పూర్ణ దుర్గాదేవి పాల్గొని ప్రతిభను కనబరిచారు.మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ శ్రీరసరాజు, అందెశ్రీ వంటి ప్రముఖులు పాల్గొని రేపటి తరాలకు తెలుగు భాష వైభవాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంతోమంది సాహితీ ప్రముఖుల వారసులకు వారి సాహిత్య సేవలు పూర్వవైభవాలను గుర్తు చేసుకుంటూ పూర్ణకుంభ బహుమతులతో సత్కరించారు. ఈ వేడుకలలో కథా పఠనంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ దుర్గ దేవి గజల్ కవి కొత్తగూడెం రాజేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ,మెడల్ అందుకున్నారు. ఈ వేడుకలకు డబ్బే దేశాల నుండి లక్షకు పైగా తెలుగు భాషాభిమానులు, సాహిత్య ప్రముఖులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్నారు.

# రోడ్ నెంబర్ వన్‌లో మారు మ్రోగిన శ్రీరామనామ స్మరణ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 12ు అయోధ్యలోని శ్రీరాముడి జన్మభూమి లో 500 సంవత్సరాల పూర్వం నుండి జరుగుతున్న పోరాటానికి తుది దిశగా సామాన్య శకం 2024 జనవరి 22న శ్రీరాముని జన్మస్థలం లో బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్నది. అయోధ్యలో మంత్ర ధారణ చెందిన అక్షింతలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని రైసుపేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు పూజలు నిర్వహించారు అట్టి అక్షింతలను రోడ్డు నెంబర్ వన్ లోని పెద్ద బావి వద్ద ఉన్న శ్రీ సీతారామ సన్నిధి నుండి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం పురవీధులలో సన్నాయి మేళాలతో భాజా భజంత్రీల తో శ్రీరామ నామ స్మరణతో ఇంటింటికి రామజ్యోతి గడపగడపకు అక్షంతల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా శోభాయానమానంగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శ్రీరాముడి మందిర నిర్మాణపు చిత్రపటాలను కరపత్రాలను అయోధ్య బాల రాముడి యొక్క అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు నెంబర్ నిర్వాహకులు వన్ మహిళలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్) జనవరి 12:

స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్ యాదవ్ అన్నారు మండలంలోని కోమాళ్ళ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు,

అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడిచి వారి గమ్యాన్ని చేరుకోవాలని స్వామి వివేకానంద 39 సంవత్సరాలు బ్రతికి భారతదేశానికి దిక్సూచిగా నిలిచిపోయినారు కోపంతో మాట్లాడితే గుణాన్ని కోల్పోతారు అధికంగా మాట్లాడితే ప్రశాంతతను కోల్పోతారు అనవసరంగా మాట్లాడితే అర్థాన్ని కోల్పోతారు అహంకారంతో మాట్లాడితే ప్రేమను కోల్పోతారు అబద్ధాలు మాట్లాడితే విలువను కోల్పోతారు ఆలోచించి మాట్లాడితే ప్రత్యేకతలు జీవిస్తారు అని వివేకానంద బోధించినారు. ఈ కార్యక్రమంలో వల్లాల ఉపేందర్, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్,వార్డ్ మెంబర్లు నరేష్, నీల సదానందం,సత్తయ్య, బోయిన కొమురయ్య, జంగిడి యాదగిరి,చందర్ నాయక్, ముప్పిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటా కళ్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల/ పెద్దపల్లి జనవరి 12(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని మారుతీ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు దాదాపు?41,04,756/- నలభైఒక లక్షల నాలుగు వేల ఏడువందల యాభైఆరు రూపాయల) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటారని అదేవిధంగా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుని కడుపులో పెట్టి చూసుకుంటామని పార్టీ ఎప్పుడూ వారికి అండగా ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు అదేవిధంగా ఎవరికి ఎలాంటి సందేహం అవసరం లేదని వందకు వందశాతం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేసి తీరుతామని అందులో ఎవరికి సందేహం అక్కరలేదని కొంతమందికి అనేక సందేహాలు ఉన్నాయని అలాంటి సందేహాలను నివృత్తి చేయడం కోసం తప్పకుండా అన్ని అమలు చేసి తీరుతామని అన్నారు అదేవిధంగా రైతులు పండించిన వరి పంటకు ఎలాంటి తరుగు లేకుండా చూసుకునే బాధ్యత నాదని భరోసా కల్పించారు అదేవిధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తాసిల్దార్ బి యాకన్న ఎంపీడీవో జి సత్తయ్య గిరిధవరి రాజేందర్ జూనియర్ రికార్డ్ అసిస్టెంట్ అనిల్ ఎంపీపీ రేణుకాదేవి సర్పంచులు పిట్టల సరిత రవికుమార్ మూల ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి అంకం రమేష్ ఓజ్జా కోమల శ్రీనివాస్ సామ మణెమ్మ శంకర్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి బోడ కుంటి లక్ష్మి చిన్నస్వామి నాయకులు సుమన్ రెడ్డి నోముల సాగర్ రెడ్డి నాగపూర్ రవి చింతం కుమార్ స్వామి బొంగోని శ్రీనివాస్ అంబాల కొమురయ్య పడాల రాజు రెడ్డి రజనీకాంత్ గోషిక రాజేశం ఆవుల ముత్తయ్య తో పాటు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## క్రీడల ద్వారా దేహదారుఢ్యం పెంపొందుతుంది

- సి. ఐ. కర్రే జగదీశ్



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జనవరి 12, అక్షరం న్యూస్.

క్రీడల ద్వార దేహదారుఢ్యం పెంపొందుతుందని, తద్వారా యువకులు ఆరోగ్యంగా ఉంటారని సుల్తానాబాద్ సీ.ఐ కర్రె జగదీష్ అన్నారు. శుక్రవారం రోజు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని జూలపల్లి కాల్వ శ్రీరాంపూర్ ఓదెల పోలీస్ స్టేషన్ల క్రీడాకారులతో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణ లో షటిల్ టోర్నమెంట్ ప్రారంబించారు. ఈ సందర్భంగా సి. ఐ. మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రీడల్లో నైపుణ్యత సాధించడం తో అంతర్జాతీయ గుర్తింపు లభించే ఆస్కారం ఉంటుందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, సమయాన్ని క్రీడలకు కేటాయించి రాణిస్తే ఉద్యోగాల్లో ప్రాధాన్యత కూడ లభిస్తుందని, అన్నారు. తాను సహజంగా క్రీడా కారునని క్రీడాకారులకు యువతకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు. గతంలో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏస్. ఐ. గా విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడ అనేక క్రీడ పోటీలను నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,సుల్తానాబాద్ ఏస్. ఐ. వినిత కాల్వ శ్రీరాంపూర్ ఏస్. ఐ. శ్రీనివాస్ జూలపల్లి ఏస్. ఐ. వెంకట కృష్ణ పొత్కపల్లి ఏస్. ఐ. శ్రీధర్, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పలువురు పాల్గొన్నారు.

# ఎంపీ నామ పేదల పక్షపాతి..





- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను గెలిపించుకోవాలి..
- నేలకొండపల్లిలో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో పెద్ద ఎత్తున
- ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ ..

ఖమ్మం/ తల్లాడ జనవరి 12 (అక్షరంన్యూస్ )

ఎంపీ నామ నాగేశ్వరరావు పేదలు,బడుగు, బలహీన వర్గాల, కార్మిక పక్షపాతి అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , పార్టీ కార్మిక విభాగం నాయకులు కాసాని నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో శుక్రవారం నేలకొండపల్లి ఆటో అడ్డాలో ఆటో కార్మికులకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. నేలకొండపల్లి - ఖమ్మం, నేలకొండపల్లి - కూసుమంచి, నేలకొండపల్లి - చెన్నారం ఆటో అడ్డా డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేసి, సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలంటే ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఎంతో ప్రేమ అని, అందుకే ఆయన తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రేమాభిమానాలు సంపాదించారని చెప్పారు. ఎంపీ గా , ట్రస్ట్ ద్వారా చేయని సేవలు లేవన్నారు. సేవకు ప్రతి రూపం ఎంపీ నామ అని అన్నారు. అడిగిన వెంటనే స్పందించే ప్రజా నాయకుడు ఎంపీ నామ అన్నారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన ఎంపీ నామను కడుపులో పెట్టుకొని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పార్టీలకతీతంగా సేవలందిస్తున్న ఎంపీ నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్న ఎంపీ నామను మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ శీలం వెంకట లక్ష్మీ , బీఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, నేలకొండపల్లి వార్డు సభ్యులు కొండా కనకప్రసాద్, గొలుసు రవి, స్థానిక ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు పులిపాటి వెంకన్న , నేలకొండపల్లి - ఖమ్మం ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు తోడేటి ఉపేందర్ తో పాటు బల్లి వెంకన్న , బల్లి వీరయ్య, ఉప్పల నాగయ్య, మందడి రామకృష్ణ, పూసపాటి అశోక్, నేలకొండపల్లి - కూసుమంచి, నేలకొండపల్లి - చెన్నారం ఆటో అడ్డా యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్రహారంలో వైభవంగా కన్నుల పండుగగా గోదాదేవి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం...!

- పూల పందిళ్లు, పచ్చని తోరణాలతో కళకళలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయం
- వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు.
- గోదా కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించిన వేద పండితులు.
- భక్తులతో కిటకిటలాడిన అగ్రహారం వేంకటేశ్వర ఆలయం.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 12 (అక్షరం న్యూస్):

ధనుర్మాస ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే గోదాదేవి అమ్మవారి కల్యాణ మహోత్సవం శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్ఛాణల మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామివారిని కల్యాణం చేసుకునేందుకు గోదాదేవి అమ్మవారు ధనుర్మాసంలో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో స్వామివారిని తిరుప్పావై పారాయణంతో మేల్కొలిపి పూజించి ప్రసన్నం చేసుకుంటుందని ఆలయ పండితులు తెలిపారు. సంవత్సరంలో ఈ ఒక్కరోజే వేంకటేశ్వరుడితో గోదాదేవి పరిణయాన్ని చూసే భాగ్యం కలుగుతుందని.. గోదాదేవి కల్యాణోత్సవం సాక్షాత్తు తిరుమలలో జరుగుతున్నట్లుగా అనుభూతి కలుగుతుందని భక్తులు పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ నార్ల రాజేశం దంపతులు అమ్మవారికి, స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం గోవిందనామ స్మరణలతో మార్మోగింది. గోదాదేవి కల్యాణంతో ధనుర్మాస పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు. చేపూరి బుచ్చయ్య, క్యాషియర్. గౌరీశెట్టి ఆనందం, మరియు కార్యవర్గ సభ్యులు. రాజూరి శేఖరయ్యా, కముతాల అశోక్, భూమలింగం, ఆకుల నాగభూషణం, కుర నందయ్య, మరియు సేవాదారులు. తాటిపల్లి నరసింహస్వామి.,భూపతి,గౌరీశెట్టి భాస్కర్, మరియు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మాదినేని నిఖిత పుట్టినరోజు వేడుకలు..



### కుట్టు మిషన్ నిత్యఅవసర సరుకులు పంపిణీ...

ఖమ్మం/ వైరా జనవరి 12 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ 5 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ కూతురు చిరంజీవి మాదినేని నిఖిత (ఐర్లాండ్) పుట్టినరోజు వేడుకలు వాసవి మంటపం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళకు 7000 రూపాయలు అయిన కుట్టు మిషన్ ను 2000 రూపాయలు విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదినేని సునీత మాట్లాడుతూ మా పాప పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పేద మహిళలకు అందించటం సంతృప్తిగా ఉందని ఆమె అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా పెనుగొండ ఉపేందర్ రావ్ సారథ్యంలో జిల్లాలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ నెంబర్ వన్ లో ఉంచారని గత ఎనిమిది నెలల కాలంగా నిరుపేద మహిళలకు 50 కుట్టుమిషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ 15 అందించామని నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో వైరా లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని సునీత తెలిపారు. జీవన ఉపాధి కోసం క్లబ్బును సంప్రదించిన

వారికి మాత్రమే కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో లయన్స్ క్లబ్బు ముందు ఉంటుందని సునీత తెలిపారు. క్లబ్ అధ్యక్షులు ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సహాయపడటంలోనే మానవత్వం వెల్లి విరుస్తుందని శుక్రవారం నిరుపేదలకు సహాయం అందించడంలో క్లబ్ ద్వారా సునీత ప్రసాద్ లను ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం కేక్ కటింగ్ చేసి క్లబ్ సభ్యులందరూ మాదినేని నిఖితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు మాదినేని దుర్గాప్రసాద్, పులి కృష్ణార్జునరావు, చెరుకూరు శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, తాటికొండ రాము, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాయపూడి వెంకటేష్, రంగా సత్యనారాయణ, రంగా వాసవి వజ్జినేపల్లి సునీత, మిట్టపల్లి సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో ఘనంగా యువజన దినోత్సవ, సంక్రాంతి పండుగ వేడుకలు..






ఖమ్మం/ తల్లాడ జనవరి 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగల సందర్భంగా శుక్రవారం నాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి, రంగవల్లులను పరిశీలించి విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పండుగా సంక్రాంతి పండుగ అని తెలిపారు. సంక్రాంతి పండుగ నుండే గ్రామాలలో మొదటి పంట చేతికి వస్తుందని వ్యవసాయదారులు, వివిధ వర్గాల ప్రజలు దీనిని ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించి పల్లె వాతావరణాన్ని సృష్టించిన విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతీ యువకులకు "దేశ నిర్మాణంలో యువత పాత్ర" అనే అంశం పై వకృత్వ, "యువ నాయకత్వం ప్రాముఖ్యత" అనే అంశం పై వ్యాసరచన, "యువ పారిశ్రామిక వేత్త విజయ గాధ వేనుక రహస్యం" అనే అంశం పై పి.పి.టి. వాలీబాల్, తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా". జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం ఖ్యాతికి ప్రపంచ నలుములలా చాటిన స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సావాన్ని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తునట్లు తెలిపారు. దీనిలో భాగంగానే యువతలో దాగి ఉన్న నిగూఢ శక్తిని వెలికి తీయటం, వివేకానందుని ఆలోచనలు, రచనలు, దృక్పదం, విలువలను అందరికి తెలియచేయటమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. యువత వివేకానందుని జీవితం గురించి తెలుసుకొని

ఆయన స్ఫూర్తిగా ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్

డా" కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్,

జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటా

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్ఞన్న**

ఓదెల/ పెద్దపల్లి జనవరి 12(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని మారుతీ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు దాదాపు?41,04,756/- నలభైఒక లక్షల నాలుగు వేల ఏడువందల యాభైఆరు రూపాయల) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటారని అదేవిధంగా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుని కడుపు లో పెట్టి చూసుకుంటామని పార్టీ ఎప్పుడూ వారికి అండగా ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు అదేవిధంగా ఎవరికి ఎలాంటి సందేహం అవసరం లేదని వందకు వందశాతం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలను అమలు చేసి తీరుతామని అందులో ఎవరికి సందేహం అక్కరలేదని కొంతమందికి అనేక సందేహాలు ఉన్నాయని అలాంటి సందేహాలను నివృత్తి



చేయడం కోసం తప్పకుండా అన్ని అమలు చేసి తీరుతామని అన్నారు అదేవిధంగా రైతులు పండించిన వరి పంటకు ఎలాంటి తరుగు లేకుండా చూసుకునే బాధ్యత నాదని భరోసా కల్పించారు అదేవిధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తాసిల్దార్ బి యాకన్న ఎంపీడీవో జి సత్తయ్య గిరిధవరి రాజేందర్ జూనియర్ రికార్డ్ అసిస్టెంట్ అనిల్ ఎంపీపీ రేణుకాదేవి సర్పంచులు పిట్టల సరిత రవికుమార్ మూల ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి అంకం రమేష్ ఓజ్జా కోమల శ్రీనివాస్ సామ మణెమ్మ శంకర్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి నాయకులు సుమన్ రెడ్డి నోముల సాగర్ రెడ్డి నాగపూర్ రవి చింతం కుమార్ స్వామి బొంగోని శ్రీనివాస్ అంబాల కొమురయ్య పడాల రాజు రెడ్డి రజనీకాంత్ గోషిక రాజేశం ఆవుల ముత్తయ్య తో పాటు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కాలారామ్ ఆలయంలో చీపురు పట్టిన ప్రధాని

**ఆలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు**

నాసిక్,జనవరి12(అక్షరం న్యూస్:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం నాసిక్‌లోని ప్రసిద్ధ ప్రాచీన కాలారాం ఆలయంలో మాప్ పట్టి పరిసరాల పరిశుభ్రతకు దిగారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం ఆయన ముందుగా స్థానిక కాలారాం ఆలయంలో పూజలు నిర్వహించారు. సంత్ ఏక్‌నాథ్ విరచిత భావార్థ రామాయణం ప్రవచనాలను ఆలకించారు. భక్తులతో కలిసి చరణాలను పఠిస్తూ చిరుతల వాయిద్యానికి దిగారు. తరువాత ఆవరణలో జరిగిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఇక్కడ శ్రమదానం, రామాయణ పారాయణంలో పాల్గొన్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఆవరణలో ఊడ్చి, తరువాత శుభ్రం చేశారు. అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ట నేపధ్యంలో పౌరులంతా విధిగా ఆలయాల పరిశుభ్రత పనులలో పాల్గొనాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇక్కడి కాలారాం ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది. గతంలో మొఘలులు విధ్వంసంలో కూలిన ఆలయాన్ని 1700 సంవత్సరంలో పున : నిర్మించారు. ఇక్కడి రాముడు కేవలం నిమిషంన్నరలో 14000 మంది రాక్షసులను సంహరించారనే కథ ఉంది. దానవుల అంతానికి పాల్పడిన ఈ రాముడికి తరువాత కాళారాముడు అనే పేరు వచ్చిందని చెపుతారు. నాసిక్‌కు రాముడికి అపూర్వ అనుబంధం ఉందని, శ్రీరాముడు ఎక్కువ కాలం ఇక్కడి పంచవటిలోనే గడిపారని వివరించారు దేశంలోని ప్రతి ఆలయం పరిశుభ్రంగా ఉండాలి. ఇందులో తాను కూడా ఓ పాత్ర వహించడం తనకు ఆనందం కల్గించిందని మోడీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. దేశంలో కుటుంబ రాజకీయాలను నిర్మూలించాలని పిలుపునిచ్చారు.



# కొమరం భీమ్ విద్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 12ు ఆధునిక యుగపు గొప్ప ఆధ్యాత్మికవేత్త మార్గదర్శకుడు అసమాన ప్రతిభా పాటవాలు గల వక్త వివేకానందుడు. యువశక్తి కి నిత్యం ప్రేరణ కలిగించే మహనీయుడి జయంతి వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం నందు ఉన్న వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ ప్రాంత సహ కారదర్శి షహీమీర్ శ్రీనివాసరావుప్రాంత మహిళా కార్యదర్శి పెద్దాడ ఆశాలత జిల్లా సంఘటన కార్యదర్శి కోరం రామారావుజిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణజిల్లా ప్రఖండ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్ బాబు ప్రాంత కార్యకారిణి బందా స్వరూపరాణి కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ జవ్వాది మురళీకృష్ణ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ కుమార్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బతుకమ్మ టీవీ 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన సిపి

**సమాజంలో పాత్రికేయుల సేవలు అమోఘం.**

**రామగుండం సిపి రెమా రాజేశ్వరి ఐపీఎస్ డిఐజి.**





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ బతుకమ్మ ఛానల్ ఎప్పటికప్పుడు వార్త కథనాలను అందిస్తూ, మరింత ప్రజాదరణ పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్, డి ఐ జి అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి కార్యాలయంలో బతుకమ్మ టి వి ఛానల్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను సిపి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బతుకమ్మ టీవీ యాజమాన్యానికి, రిపోర్టర్లకు,ప్రేక్షకులకు,ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో బతుకమ్మ టీవీ ఛానల్ మరింత ప్రజాదరణపొందాలని ఆకాంక్షించారు.2023 సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు పాత్రికేయుల సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు కంది నాగరాజు,మధుకర్ గౌడ్,సాయి,తిరుపతి పాల్గొన్నారు.

# రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

**సమీక్షలో అధికారులకు మంత్రుల ఆదేశం**

హైదరాబాద్,జనవరి12(అక్షరం న్యూస్:రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... గత ప్రభుత్వంలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మెజార్టీ పనులు పూర్తయిన ౼ూఒఃఅ ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి వదిలేశారని మండిపడ్డారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్పందించ లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌తో పాటు, పెండింగ్‌లో ఉన్న టన్నెల్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మెయింటెనెన్స్ కూడా చేయలేదని మండిపడ్డారు. కాలువలకు మరియు వరద కాలువకు గత 10 సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్ లేకపోవడంతో చెట్లు, పూడిక పెరిగిందని చెప్పారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు సుమారు 100 కోట్లు, పనులకు గానూ మరో 100 కోట్లను త్వరితగతిన విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీ శబరి విద్యానికేతన్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి- 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ శబరి విద్యానికేతన్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషాధారణలతో అలరించి భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగ సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పండుగను జరుపుకున్నారు. ఉపాధ్యాయులు చిన్నారులు సంక్రాంతి ముగ్గులు వేసి అలరించగా కుండలో పాలు పొంగించి బొమ్మల కొలువు అందంగా తయారుచేశారు. చిన్నారులకు రేగు పండ్లు పూలతో తలపై భోగి పండ్లు పోశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ తో పాటు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా నూతన భవనాలు ప్రారంభం

- సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ భవనం మరియు పల్లె దవఖాన ను ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నేడు శనివారం ప్రారంభించ బడును అని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

## ఆవోప ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ వివేకానందుని జీవితం ప్రపంచానికి ఆదర్శమని, యువకులందరూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ , పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్ , ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, కోశాధికారి కటకం సత్యనారాయణ, ఆవోపా కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, గంప లక్ష్మీనారాయణ, కటకం జనార్ధన్, మరియాల ప్రసాద్, కముటాల శివకుమార్, గజవాడ నాగరాజు, సిద్ధం శెట్టి వేణు, జిల్లా రమేష్,వాడకట్టు అభ్యుదయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, మిత్రులు శ్రేయోభిలాషులు దాదాపు 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డి క్రీడాకారులు అనిల్ , నరేష్ లకు చిరు సన్మానం మరియు నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగింది.

## అయోధ్యలో శ్రీరాముడు బిజెపికి సొంతం కాదు ఆస్తి అసలే కాదు

- మంచిర్యాల ఎమ్మెల్యే కే.ప్రేమ్సాగర్ రావు



**మంచిర్యాలబ్యూరో,జనవరి12,(అక్షరం న్యూస్):**' అయోధ్యలో శ్రీరాముడు బీజేపీకి సొంతం కాదని ఆస్తి అంతకన్నా అసలే కాదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.ఆ క్రమంలో చూస్తే ఎమ్మెల్యే నివాస గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ తీరును నిశ్చయంగా ఆక్షేపించారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీరాముని పేరుతో ఓట్ల రాజకీయం చేయడం శోచనీయమన్నారు.ఆ శ్రీరాముడు ప్రపంచంలోని ప్రతి హిందువు ఆరాధ్యదైవమన్నారు.అయితే కాంగ్రెస్ హిందువు,శ్రీరామునికి వ్యతిరేకమనే ప్రచారం ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే బీజేపీ కుట్రను ఆయన తీవ్రంగా ఖండించారు.కాగా శ్రీరాముని కల్యాణం తరువాత అక్షింతలను పంచడం ఆనవాయితీ కాగా విగ్రహాల ప్రాణప్రతిష్ఠ ముందు అక్షింతలను పంచడం విడ్డురంగా ఉందని విమర్శించారు.కాంగ్రెస్ హయాంలో అనేక హిందువు దేవాలయాలు,శ్రీరాముని ఆలయాలు నిర్మాణం జరిగాయని ఆయన వివరించారు.ఇప్పటికైనా బీజేపీ శ్రేణులు దేవుని పేరుతో సెంటిమెంట్ రగిలించి ఓట్లు పొందాలనే ఆలోచనకు స్వస్తిపలకాలని సూచించారు.ఆ సెంటిమెంట్ ను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలనే కేసీఆర్ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో రాబోయే పార్లమెంటు ఎన్నికల కూడా నరేంద్రమోదీ ఓటమి చెంది రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమని ఆయన ప్రకటించారు.

## రచ్చకెక్కిన బీజేఎంసీ రాజకీయం

- అవిశ్వాస తీర్మాన చేసిన 16 మంది కార్పొరేటర్లు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 12/ అక్షరం న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ కార్పొరేషన్ లో లాగానే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయం సైతం రచ్చకెక్కింది. కార్పొరేషన్ లో అవిశ్వాస తీర్మానానికి ఏకంగా 16 మంది కార్పొరేటర్లు పూనుకున్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్ పై గతంలో అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోక్యం చేసుకొని అప్పుడు ఆ సమస్యను సద్దుమణిగేలా చేశారు. మళ్లీ తాజాగా శాసనసభ ఎన్నికలు ముగిశాక కాంగ్రెస్ పార్టీ అధికారం రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో అవిశ్వాసాల తీర్మాణాల రగడ మొదలైంది. దీనిలో భాగంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ మహేందర్ గౌడ్ పై 15 మంది కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ పూ లపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ శశాంక్ కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. మొత్తం 22 మంది కార్పొరేటర్లు ఉండగా 16 మంది కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మాణానికి మద్దతు తెలుపడం గమనార్హం.

# కృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 12 అక్షర న్యూస్:** రమగిరి మండలంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు హిల్-ఫోర్ట్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై హాజరై పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదే విధంగా సంక్రాంతి పండగ యొక్క విశిష్టత లో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో 67 మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతి 1, 016రూ.లు, ద్వితీయ బహుమతి 516/-, తృతీయ బహుమతి 216/- లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు 101/- రూ.లు లని ముఖ్య అతిథులగా విచ్చేసిన కలవచర్ల గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణ రెడ్డి , పన్నూరు సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, లయన్స్ క్లబ్ శతాబ్ది అధ్యక్షులు ముకుంద రెడ్డి, వెంకట రమణ రెడ్డి, చంద్రమౌళి, శ్రీలత, శ్రీదేవి, డా. శరణ్య, సురేందర్ రెడ్డి చే




ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటమి లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ పార్టీ కలిసికట్టుగా పనిచేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పిలుపు.
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సిపిఐ పాత్ర అమోఘం.
- ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి.

**నాగర్ కర్నూల్ జనవరి 12(అక్షరం న్యూస్):** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కులం మాదా బిజెపి దాని మిత్రపక్ష పార్టీలను ఓడించాలని దేశ ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని పరిరక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కె సాంబశివరావు పిలుపునిచ్చారు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ అధ్యక్షతన జరిగిన సిపిఐ అభినందన సభలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కె దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కే రాజేశ్వర్ రెడ్డి తో కలిసి సాంబశివరావు నాగర్ కర్నూల్ లో ప్రసంగించారు ఈ సందర్భంగా కే సాంబశివరావు గారు కే దామోదర్ రెడ్డి గారు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ గడచిన అసెంబ్లీ ఎన్నికలలో మీరు పార్టీలు వ్యక్తిగత ప్రయోజనాల కన్నా రాష్ట్రంలో పది సంవత్సరాలుగా సాగుతున్న నిర్బంధ నిరంకుశ పాలనను తుది ముట్టించాలని పట్టుదలతో పనిచేయని అందుకు ప్రజలు పెద్ద ఎత్తున సంపూర్ణ మద్దతు ప్రకటించారని దాని ఫలితమే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సాంబశివరావు తెలిపారు కమ్యూనిస్టులు పుట్టిందే పేద ప్రజల అవినీతి రాహిత కులమత ప్రాంత విద్వేషాలు లేని సమాజ సాధనకై మనిషి ఉన్నంతవరకు వాడికి కష్టం ఉన్నంతవరకు ఈ భూమ్మీద ఎర్రజెండా ఉంటుందని సాంబశివరావు గారు ఉద్ఘటించారు కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాల చరిత్రలో ఏ ఒక్కరోజు అధికారంలో లేకున్నా పీడిత తాడిత ప్రజల సమస్యల విముక్తి తమ లక్ష్యం అని మీరువిరామంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి నిలిచింది అన్నారు ఐదు పది సంవత్సరాలు అధికారం లేకపోతే కనుమరుగే రాజకీయ పార్టీల్ని ఎన్నో చూసాం కానీ ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని నిర్బంధాలు వచ్చినా పేదవాడి పక్షాన నిలిచింది కమ్యూనిస్టులేనని ఆయన గుర్తు చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ




బలపరిచిన నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి శాసనసభ సభ్యులను గెలిపించినందుకు జిల్లా ప్రజలకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ తరఫున ఆయన కృతజ్ఞత తెలియజేశారు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో మతోన్మాద బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలని వారు పిలుపునిచ్చారు నేడు గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ ఇచ్చినటువంటి సిపిఐ పార్టీని కలుపుకొని ముందుకెళ్లాలని ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల గెలుపులో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపులో సిపిఐ పార్టీ పాత్ర అమోఘమైనదని మేము ఎప్పటికీ మర్చిపోమని వారు అన్నారు గత 40 సంవత్సరాల నుండి కమ్యూనిస్టులతో స్నేహ సంబంధాలు కలిగి ఉన్న మేము భవిష్యత్తులో కూడా దాన్ని మరింత బలోపేతం చేసి ముందుకు సాగుదామని మా పార్టీ నాయకత్వంతో సమానంగా కమ్యూనిస్టులను కలుపుకొని ముందుకెళ్తామని వారు తెలియజేశారు అనంతరం జిల్లా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులను సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ అధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవి గాయకుడు పల్లె నర్సింహా మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయ రాములు నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ ఈర్ల చంద్రమౌళి గారు కే ఏసు పి విజయ డు ఆర్ ఇంద్ర నాగర్ ఏఐటియుసి ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మహిళా సమైక్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివశంకర్ బండి లక్ష్మీపతి తప్పెట కిరణ్ గారు ప్రేమ్ కుమార్ బీజ్జ శ్రీనివాస్ మర్యాద వెంకటయ్య కే వెంకటమ మధు గౌడ్ కృష్ణాజి కే శివకృష్ణ కొత్త రామస్వామి డి బాలమురళి కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతితొ ఘనంగా జాతీయ యువదినోత్సవం





- వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలతో నివాళులు

**మంచిర్యాలబ్యూరో,జనవరి12,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బొబ్బిలి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి-జాతీయ యువజన ఉత్సవం పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని సైన్స్ సెంటర్లో ఘనంగా యువ దినోత్సవం నిర్వహించారు.ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్,అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్,జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ లు హాజరైనారు.ఆ నేపథ్యంలోనే స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆ సందర్భంగా కలెక్టర్,అతిథులు మాట్లాడుతూ..యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు.అలాగే యువతీ యువకులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని సూచించారు.అనంతరం20 యువజన సంఘాలకు రక్త దానం చేసిన యువకులకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఇంకా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన వాళ్లకు శాలువలు కప్పి మెమొంటోలు బహుకరించి సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సన్మానించారు.

# వికారాబాద్ జిల్లా వ్యవస్థలు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలి







- ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి.
- విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువస్తాం.
- టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, జనవరి 12, అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాను విద్యలో అగ్రగామిగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం సాకేత్ నగర్ లో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా 2024 క్యాలెండర్ ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనిజిల్లా విద్యా వ్యవస్థకు కావాల్సిన నిధులు తేవడానికి కృషి చేస్తానని ,జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ,ఏ దేశం అభివృద్ధి చెందిన అది విద్యతోనే సాధ్యమవుతుందని ,గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో పూర్తిగా వెనుకబడిపోయిందని ,కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఎన్నికలలో హామీల ప్రకారం బడ్జెట్లో పదిహేను శాతం నిధులు విద్యకు కేటాయించేలా కృషి చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలు, ఆర్థికంగా కృంగిపోయిన వారి పిల్లలు మాత్రమే చదువుతున్నారని వారి అభివృద్ధికి, ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆయన కోరారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం, మాట్లాడుతూ పరిరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ దేయంగా పనిచేస్తుందని, అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మోయి జ్ ఖాన్ జిల్లా శశిధర్ కార్యదర్శులు, పవన్ కుమార్, కృష్ణవేణి నీలమ్మ నవపేట్ , దారూర్ కొడంగల్ దౌలతాబాద్ పూడూర్అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు రవీందర్ అజయ్ కుమార్ ప్రభాకర్ పరమేష్ అనిల్ ఎఫ్ నర్సింలు ప్రభాకర్ పరమేష్ శేఖర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేను డబ్బులు తిసుకున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా

-స్తంభంపెల్లి ఎంపిటిసి పొడేటి సతీష్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** నాకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని ఒకవేళ ఇచ్చినట్లయితే నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని, వైస్ ఎంపీపీ ఇవ్వనందు వల్లే నేను అవిశ్వాస తీర్మానంలో పాల్గొనలేదని జగిత్యాల జిల్లా వెలుగటూర్ మండలం స్తంభంపల్లి ఎంపిటిసి పోలీస్ సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో క్రితం జగిత్యాల జిల్లా ఆర్డీవో కార్యాలయం లో వెలగటూర్ ఎంపీపీ పై అవిశ్వాస పెడుతున్న నేపథ్యంలో నాకు వైస్ ఎంపీపీ ఇస్తానని హామీ ఇచ్చారని దానితో నేను అవిశ్వాస తీర్మానానికి మొగ్గు చూపానని తీరా సమయానికి వైస్ ఎంపీపీ ఇవ్వడం లేదని తెలిసిన వెంటనే నేను అవిశ్వాస తీర్మానానికి దూరంగా ఉన్నానని కావాలనే నాపై అనవసరంగా నిందలు వేస్తున్నారని నేను డబ్బులకు అమ్ముడుపోయానని అంటున్నారని నేను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే నా పదవికి నేను రాజీనామా చేస్తానని నేను ఎలాంటి చర్చలకైనా అంబేద్కర్ చౌక్ లోకి రావడానికి సిద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లూరి రామ్ చందర్ గౌడ్ మరియు ఎంపీపీ లక్ష్మి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2 ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 12:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కోరారు. మండల కే%శీ%ద్రం లో సిపిఎం పార్టీ ఆఫీస్ లో మండల కమిటీ సమావేశం మైలరం వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఆందోళనలు పోరాటాలు చేపట్టాలని సూచించారు,ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు సమస్యలను పరిష్కరించాలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారుఅనునిత్యం ప్రజల కోసం పోరాడే సిపిఎం ను మండలంలో మరింత పటిష్టం చేసేందుకు అభివృద్ధికి తోడ్పడేలా పార్టీ గ్రామస్థాయి నాయకత్వం సిద్ధం కావాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పొదల నాగరాజు మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల కమిటి సభ్యులు కాదరి ఐల్లయ్య, కాదరి అంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగనాయక కల్యాణ మహొత్సవం



**జ్యోతి నగర్ జనవరి 12 అక్షరం న్యూస్:** ఎన్టిపిసి కృష్ణా నగర్ కాలనీ లో గల శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో గోదా రంగనాయకుల కళ్యాణ మహొత్సవాన్ని ఆలయ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం రాధాకృష్ణ దేవాలయంలో ఆలయ వేద పండితులు శ్రీధరాచార్యులు భానుచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాయక విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి వేదమంత్రాలతో కళ్యాణ మహొత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు, కళ్యాణ మహొత్సవ వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ నాయకులు సురేష్ మనోజ్ శివు డాలియా, జుగల్ డాలియా శ్రీను మనాలి వేణుమనాలి లు పాల్గొనగా. భక్తులు సిహెచ్ కిషన్ రావు దంపతులతో పాటు కాలనీకి చెందిన పలువురు కుటుంబ సభ్యులతో కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు,

## బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జంగిలి సాయి బాబా...




**బచ్చన్నపేట/జనవరి12/అక్షరం న్యూస్:** బచ్చన్నపేట ప్రెస్ క్లబ్(రి.నెం. 272/2023) మండల అధ్యక్షుడిగా జంగిలి సాయి బాబా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులుగా చింతల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులు వనమైన వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు సిరిపాటి అరుణ్ కుమార్, ఎండి. సలీం, సహాయ కార్యదర్శులుగా గొర్రె దేవదాసు, నీల పవన్ కుమార్, కోశాధికారిగా అల్వాల రాజు, ఆర్గానైజర్లు జేరిపోతుల రమేష్, చింతల మధు కృష్ణ, మినుకురి లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కోడూరి కార్తీక్, కర్రే సంపత్, ఇజ్జగిరి కరుణాకర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# రామగుండం నగరపాలక సంస్థకు గత ప్రభుత్వంచే టెంట్లు,షామియానా,టేబుల్లు కుర్చీలు తదితర వస్తువుల కొనుగోలు పై శ్వేత పత్రం విడుదల చేయాలి


అక్షరం
Akharam Telugu Daily Main 12-1-24 - 12 Jan 2024 - Page 11
లక్షల రూపాయలు వెచ్చించారు..




**'అక్షరం ఎఫెక్ట్'**
- మద్దెల దినెష్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:** లక్షల రూపాయలు వెచ్చించారు అనే శీర్షిక అక్షరం దినపత్రికలో రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ స్పందిస్తూ శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ అధికారులను డిమాండ్ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. రామగుండం నగర పాలక సంస్థ కు గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన పేదలకు కంటి వెలుగు పథకంలో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ వారు టెంట్లు,టేబుల్లు,షామియానా కుర్చీలు, బల్లలు,ఇతర సామగ్రి కొనుగోలులో టెండర్లలో ప్రతిపాదించిన ప్రతిపాదనలు ఏంటి?కాంట్రాక్టర్లు దగ్గర నుండి సామాగ్రిని హ్యాండ్ ఓవర్ చేసుకున్న అధికారులు ఎవరు? కంటి వెలుగు ప్రోగ్రాం అనంతరం సామాగ్రిని టేకెన్ ఓవర్ చేసుకున్న అధికారి ఎవరు వాటికి సంబంధించిన పూర్తి సమాచారం పైన రామగుండం నగర పాలక సంస్థ శ్వేత పత్రం విడుదల చేయగలరని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినెష్ కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు.

ప్రజాధనంతో లక్షలాది రూపాయలను వెచ్చించి లక్షణంగా పలు సామాగ్రిని కొనుగోలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో వినియోగించుకునే సమయం వచ్చేసరికి వాటి స్థానంలో కిరాయి సామాగ్రిని తెచ్చి అవసరాలను ఆర్థిక భారంతో ఒడ్డెక్కించారని ఆయన ఆరోపించారు. నగర పాలక సంస్థ కు సంబంధించిన టెంట్ తదితర సామానులు ఉన్నప్పటికీని ఇంతకు కిరాయికి టెంట్ సామాగ్రి తేవాల్సిన అవసరం ఏముందని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఇంతకు కొనుగోలు చేసిన సామాగ్రి ఏమైనట్లని, ఎవరన్నా ఆమ్ముకున్నారా? దీనిపై విచారణ చేపడితె వివరాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. అవసరమని భావించిన సామాగ్రిని,ఎందుకని వినియోగించనట్లు? గత ఫిబ్రవరి మాసంలో జరిగిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ శాఖ అధికారులు పలు సామాగ్రిని కొనుగోలు చేశారు. భవిష్యత్తు అవసరాల వినియోగం కోసం అవసరమని భావించి దాదాపు 7 లక్షల రూపాయలతో వివిధ రకాల సామాగ్రిని కొనుగోలు చేశారని,నామినేషన్ పద్ధతిన కొనుగోలు చేసిన ఈ సామాగ్రికి,బిల్లులను కూడా చెల్లించారని ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ శాఖ చెల్లించిన బిల్లుల ప్రకారం సంస్థ వద్ద 420 ప్లాస్టిక్ ఫైబర్ కుర్చీలు, 56 ఇనుప టేబుళ్లు,ఏడు షామియానా టెంట్లు,28 రోప్ లు,105 ఐరన్ పెగ్స్,140 బాంబుస్, 35 కూల్ వాటర్ క్యాన్లు,320 టేబుల్ క్లాత్ లు ఉండాలి, కానీ ఇటీవల జనవరి మొదటి వారంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఈ సామాగ్రిలో ఏ ఒక్కటి కూడా వినియోగించకుండా అవసరమైన సామాగ్రిన0తా కిరాయికి తెచ్చారన్నే ఆరోపణలు ఉన్నాయిని, వాటికోసం ఐదు లక్షల రూపాయలనుకేటాయించారని ఆయన ఆరోపించారు. మరి ఈ మాత్రం దానికిగతంలో లక్షలు వెచ్చించి సామాగ్రిని ఎందుకు కొనుగోలు చేసినట్లని ఆయన ప్రశ్నించారు. ఇంతకు కొనుగోలు చేసిన సామాగ్రి ఎక్కడ ఉందని? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయనీ,అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయని,ఐతే,రామగుండం కార్పొరేషన్ శాఖ పరంగా కొనుగోలు చేసిన సామాగ్రిని స్టోర్ రూమ్ కు పరిమితం చేశారా అధికారులు? కొనుగోలు చేసిన సామాగ్రిలో చాలా మట్టుకు మాయమైన విషయం బహిర్గతమయిందిని అనేక ఆరోపణున్నాయని, ఈ విషయంపై విజిలెన్స్ విచారణ చేయాలని ఆయన కోరారు. సమన్వయ లోపం,అవగాహన రాహిత్యంతో కొనుగోలు చేసిన ఈ సామాగ్రిని సక్రమంగా వినియోగించే పరిస్థితులు లేవన్న విషయం స్పష్టమైందని,కొనుగోలు చేసిన 10 నెలల్లోనే భారీగా సామాగ్రి మాయమవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని ఆధరబాదరగా కార్పొరేషన్ శాఖ అధికారులు కొనుగోలు చేసిన సామాగ్రి పేరిట ప్రజాదనం దుర్వినియోగమైనట్లేననే అని అనుమానాలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో నగర పలక సంస్థ కార్యాలయంలో నుండి స్క్రాప్ మాయమైందని అదే తంతుగా అవినీతి,అక్రమాలకు కార్పొరేషన్ కార్యాలయం నిలయంగా మారిందని ఆయన ఆరోపించారు. రామగుండం కార్పొరేషన్ శాఖలో ప్రస్తుతం సామాగ్రి మాయం వ్యవహారం చర్చనీయాంశంగా మారిందని,నిధుల దుర్వినియోగా నికి కారణమైన ఈ ఉదంత%శీ% పై సంబంధిత ఉన్నత అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని,సమగ్ర విచారణ జరిపించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. నిజానిజాలను బహిర్గతం చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని విజిలెన్స్ విచారణకు జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# యువతకు వివేకానందుడు ఆదర్శం..





- ఘనంగా స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు...
- దాసరి యజ్ఞశ్రీ ఆధ్వర్యంలో జాతీయ యువజన ఉత్సవాలు
- ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సౌజన్యంతో...

**జ్యోతి నగర్ జనవరి 12 జిల్లా అక్షరం న్యూస్:** స్వామి వివేకనంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా స్థానిక ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య క్యాంపు లోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సౌజన్యంతో దాసరి యజ్ఞశ్రీ ఆధ్వర్యంలో వివేకానందుని 161వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్, వారి కుమార్తె దాసరి యజ్ఞశ్రీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసరి యజ్ఞశ్రీ వివేకానందుడు దేశానికి చేసిన సేవలను వివరించింది. భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను, హిందూ గొప్పతనాన్ని, దేశ సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి తెలియజేసి, శాంతి సమాధానం తో పాటు దేశ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడడానికి ఆయన ఎంతో కృషి చేశారని ఆమె తెలిపింది. అదేవిధంగా మన దేశ యువతను చైతన్య పరచి దేశానికి సైనికులుగా మారాలని బోధించిన గొప్ప ధార్మిక బోధకుడు వివేకానందుడని ఆమె ఆయన సేవలను కొనియాడింది. వివేకానందుడు దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కులమత బేధం లేకుండా మతసామరస్యానికి దేశ అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరుతున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్, ప్రేమ్ చేతన్ రాజ్, కిరణ్ కుమార్ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# టీచర్స్ ప్రీమియం లీగ్ సీషన్ 3 ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంకు రాజయ్య స్మరకార్ధం నిర్వహించిన టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్ ,వేములవాడఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంకు రాజయ్య సేవల్ని గుర్తు చేశారు..ఆయన ఒక గొప్ప విద్యావేత్తగా విద్యార్థులకు ఎంతో జ్ఞానన్నీ బోధించారని అన్నారు.. దురదృష్టవశాత్తు కరోనా వారిని కబళించి మన మధ్య నుంచి దూరం అయ్యారని అన్నారు..ఆయన సేవలను గుర్తుంచుకొని నేడు ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.. ఉపాద్యాయులు తమ రోజువారి విధులతో అలసిపోయి నేడు ఆట విడుపుగా క్రికెట్ టోర్నమెంట్ పెట్టుకోవడం సంతోషం అన్నారు.. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రేక్షకులకు ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని తమ దృష్టికి మీరు తెచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు.. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచడానికి తమ వంతుగా కష్టపడతారని అన్నారు..త్వరలోనే మెగా డీఎస్సీ వేయడం జరుగుతుందన్నారు..



# ఉద్యోగంలో పదోన్నతి మరింత బాధ్యత పెరుగుతుంది





- పోలీసు కమీషనర్ రెమా.రాజేశ్వరి

**మంచిర్యాలబ్యూరో,జనవరి12,(అక్షరం న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా పనిచేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన 8మంది,హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తు ఏఎస్ఐగా పదోన్నతి పొందిన10 మంది,కానిస్టేబుల్ గా పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందిన 19 మంది సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి(డిఐజి) శుక్రవారం కార్యాలయంలో అభినందించారు.ఆ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పోలీసు శాఖలో పదోన్నతి స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకం గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు.కాగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని,ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని,మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని,మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.ఆ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్‌లో డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తాం

- 20 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 12/అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అన్నారు.గోదావరిఖని 46వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో 20 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు కల్వర్టులు,రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కార్పొరేషన్ పరిధిలో చాలా డివిజన్ లు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నాయన్నారు.ప్రణాళికతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ కార్యక్రమాల ను అందజేస్తామన్నారు.ప్రజల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా పాలన తీసుకువస్తామని తెలిపారు.ఎవరికి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన నేరుగా ప్రజలు నా దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి పాటుపడతా మన్నారు.46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ ఏఈ,డిఈ తో పాటు అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్‌టిపిసిలో గోదారంగనాధుల కూడరై ఉత్సవం





**జ్యోతి నగర్ జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్. టీ . పీ.సి వైకుంఠపురం లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ భు నీలా అలి మేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధి లో. శుక్రవారం ధనుర్మాసం లోని కూడారై పాశురాన్ని (28 వ పాయసం పాశురం) సందర్భంగ 108 గంగాలలో పాయసాన్ని గోదారంగనాధులకు సమర్పించుకొని పాయసాన్ని సేవించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆ గోదా రంగనాధుల అనుగ్రహానికి పాత్రులైనారు. సాయంకాలం 14వ తేదీన జరిగే 'గోదా రంగనాధుల కళ్యాణోత్సవ' సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా 'సారె సమర్పణ' ఉత్సవంలో స్త్రీ మూర్తులు వివిధ రకాలైన తీపి పదార్థాలను గోదా అమ్మవారికి మరియు శ్రీనివాసునికి సమర్పించుకునే కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. 'సారె సమర్పణ' కార్యక్రమం విష్ణు సహస్ర నామ సమితి మరియు హరి హర దేవాలయ కమిటీ నేత్రుత్వంలో ఆలయ పూజారి వానమామలై రామాచార్యులు నిర్వహణలో కనుల పండుగగా జరిగినది.

# ఘనంగా శ్రీ గోదా దేవి రంగనాయకుల కళ్యాణం





**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ జనవరి:12 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో రంగ రంగ వైభవంగా శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం చూడముచ్చటగా శుక్రవారం జరిగింది. ధనుర్మాస మహెూత్సవాలను డిసెంబర్ 17 నుండి ఆదివారం 14 వరకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులు గడ్డం జితేందర్, ఉపాధ్యక్షులు గంట వెంకటేష్ గౌడ్ , ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ చారి ఆధ్వర్యంలో అర్చకులు రంజిత్ కుమార్ నందు స్వామీ, గోపాల చారి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, శుక్రవారం ఉదయం 7-00 గంటలకు కూడారై 27వ పాశురం సందర్భంగా 108 గంగాళాలతో పాయసం ఉత్సవము ఎంతో వైభవంగా జరిపారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పెళ్లి పందిట్లో 10:30 గంటలకు విశ్వక్సేన పూజ , పుణ్యాహవచనం నీరాజన ,మంత్రపుష్పాలను , శాస్త్రోక్తంగా శ్రీ గోదాదేవి రంగనాథుల కల్యాణోత్సవం వేదమంత్రాలతో అంగ రంగ వైభవంగా జరిపారు. అనంతరం ఆలయ నూతన కమిటీ , గోదా గోష్టి భక్తబృందం, సనుగుల ఈశ్వర్ కృష్ణ భక్తి బృందం పోతు ఆంజనేయులు నారాయణ భక్తి బృందం సుమారు 1000 మందికి తీర్థ ప్రసాదాలు అన్నప్రసాధం వితరణ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులతో భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేయించి ఆలయకమీటీ వారు వారికి బహుమతులు అందజేశారు, శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణోత్సవాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు నంది కిషన్ , మెగి నరసయ్య , ముత్యాల ప్రభాకర్ రెడ్డి, రామాగౌడ్, రమేష్, కిషన్, సంతోష్ చారి, గుండాడి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి , సత్సంగ సదనం లక్ష్మమ్మ , గంట అంజమ్మ శ్యామ మంజుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ్మాటి నరసయ్య , సద్ది లక్ష్మారెడ్డి , గుండాడి రామ్ రెడ్డి , పందిళ్ళ లింగం గౌడు, బుచ్చా గౌడ్ , శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ ఆలయ కమిటీ చైర్మన్ పారి పెల్లి , రామ్ రెడ్డి, బిజెపి నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి, యమగొండా కృష్ణారెడ్డి, పారి పెల్లి సంజీవరెడ్డి , లింగారెడ్డి మల్లారెడ్డి, బాలిరెడ్డి, లక్ష్మారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద వ్యక్తి కాదు మహాశక్తి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య..



**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 12((అక్షరం న్యూస్ ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య మాట్లాడుతూ 1863 జనవరి 12న కలకత్తాలో జన్మించిన స్వామి వివేకానంద అతి చిన్న వయసులోనే ప్రపంచ దేశాలలో మన దేశ ఖ్యాతిని సంప్రదాయాలను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని యువతకు స్ఫూర్తిగా, మార్గదర్శకుడిగా నిలిచిన మహానుభావుడు స్వామి వివేకానంద అని పనిలో ఉద్యమించండి మీరు పట్టలేనంతగా అద్భుత శక్తి మిమ్మల్ని ఆవహించడాన్ని మీరే గమనిస్తారు, ఇతరుల కోసం చేసిన ప్రతి చిన్న పని మీలోని అంతర్గత శక్తిని జాగృతం చేస్తుందని స్వామి వివేకానంద చెప్పారని గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో భారతదేశం ఒక విశ్వ గురువుగా కావాలని, మనందరం కూడా మనకున్న సమయంలో దేశం కోసం సమాజం కొరకు కేటాయించి దేశ భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారుఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కంసాని రాకేష్, నగర ఉపాధ్యక్షులు చరణ్, రాజేష్, నగర సంయుక్త కార్యదర్శులు రాజు, సందీప్, డిగ్రీ కళాశాల కార్యదర్శి రాహుల్, సంపత్, ప్రభాస్, రామ్ విగ్నేష్, శిరీష, సాయి వర్షిణి, అఖిల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ క్రీడలు ప్రారంభం



**జ్యోతి నగర్ జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** జ్యోతి నగర్ టౌన్షిప్ లోని రోలర్ స్కేటింగ్ గ్రౌండ్లో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ సమయస్ఫూర్తికి, చాకచక్యానికి, క్రమశిక్షణకు దొహద పడుతాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలర్ స్కేటింగ్ అసోషియేషన్ నిర్వహణలో శుక్రవారం ఎన్టీపిసి పిటిఎస్ లోని రింక్ గ్రౌండ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించగా...కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లా జిల్లాస్థాయి రోలర్ నుంచి చిన్నారి క్రీడాకారులు హజరయ్యారు.. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, అతుల్ కుమార్ దేశాయ్, అలోక్ చంద్ర ఠాకూర్, రోలర్ స్కేటింగ్ అసోషియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దయానంద్ గాంధీ, కార్యదర్శి యం.కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు..

## జాతరలో పారిశుద్ధ్య పనులపై స్పెషల్ ఫోకస్..

- ఎంపీడీవో ఎల్ . భాస్కర్




**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12 (అక్షరం న్యూస్):** మకర సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు భీమదేవరపల్లి మండల ఎంపీడీవో ఎల్. భాస్కర్ తెలిపారు. నేటి నుండి ఈ నెల 18 వరకు పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య పనులపై యుద్ధ ప్రాతిపదికన పర్యవేక్షించాలని సూచించారు. రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన తెలిపారు. భీమదేవరపల్లి పంచాయతీ అధికారి నాగరాజు, ఎల్కతుర్తి పంచాయతీ అధికారి రవి పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ వారికి తగు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. జాతరలోని పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శులను, పారిశుద్ధ్య సిబ్బందిని హెచ్చరించారు.

## క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం..

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 12 (అక్షరం న్యూస్):** క్రీడాలతో విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని శాత్రజపల్లి లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ పోటీలను ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అలిశెట్టి ప్రభాకర్,స్వామి వివేకానంద చిత్రాపాటలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాషంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు..చదువుతో పాటు క్రీడలూ విద్యార్థులకు అవసరమని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు..అందరి సహకారంతో రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్,క్రికెట్,కబడ్డీ,ఖోఖో,పోటీలను నిర్వహించుకుందాం అన్నారు..చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు..

## సెంట్రల్ టెలికాం అడ్వైజర్ బోర్డ్ కమిటీ సభ్యులను అభినందించిన ఎంపి బండి సంజయ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్/ జనవరి 12 :** సెంట్రల్ టెలికాం అడ్వైజర్ సెంట్రల్ బోర్డ్ కమిటీ సభ్యులు గా నియమితులైన ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మద్దుల బుగ్గారెడ్డి ,రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పిట్ల శ్రీశైలం మెకర్తి శ్రీనివాస్ లను కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ వారిని శుక్రవారం అభినందించారు. నూతనంగా నియమింపబడ్డ సందర్భంగా మద్దుల బుగ్గారెడ్డి ,పిట్ల శ్రీశైలం , మెకర్తి శ్రీనివాస్ లు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన ఎంపి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ గా దూబల బుచ్చిరాజు నియామకం



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ / జనవరి -12 (అక్షరం న్యూస్):** హైదరాబాద్ జనవరి 11 గురువారం అడ్మిషన్ ఆఫీసులో సిరిసిల్ల జిల్లాకు చెందిన దూబల బుచ్చిరాజుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ రాష్ట్ర కమిటీ నెంబర్ గా నియమిస్తూ పత్రికా ప్రకటన తెలిపి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బుచ్చిరాజు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా పనిచేసిన అనుభవం ఉన్నదని అన్నారు, ప్రతి కమిటీ సభ్యుడు మానవ హక్కులను కాపాడాలన్నారు. స్త్రీలపై జరుగుతున్న హత్యలు బాల బాలికలపై జరుగుతున్న హత్యలపై వినియోగదారుల చట్టాలు రక్షణ చట్టాలు విద్య హక్కు చట్టాలు, భారత రాజ్యాంగం,వాటిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు.

## వివేకానంద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయండి....!

**- కమిషనర్‌కు సపరివార్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల వినతి**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 12 (అక్షరం న్యూస్):** స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవమును పురస్కరించుకొని వేములవాడ పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ చౌరస్తాలో స్వామి వివేకానంద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శుక్రవారం సపరివార్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సపరివార్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, సభ్యులు, తోట వెంకటేశం, వంగళ విజయ్, మనోహర్ ఉన్నారు.

## రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ జనవరి 12:** ముత్యాల ముగ్గులు భోగి మంటలు గొబ్బెమ్మలు సంప్రదాయ దుస్తులతో హరిదాసు వేషధారణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన విద్యాలయం నందు ప్రిన్సిపాల్ వర్మ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగుదనం ఉట్టి పడేలా విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ వర్మ రాజు విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా కళ్యాణ ఉత్సవం కుడారై' వేడుకలు

**- హాజరైన ఎమ్మేల్యే విజయ రమణారావు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 12, అక్షరం న్యూస్:** ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనాయకుల స్వామి వారి కళ్యానం తో పాటు కూడారై వేడుకను కూడా ఘనంగా నిర్వహించారు. కూడారయి ఉత్సవం గురించి అర్చకులు సౌమిత్రి వేణుమాధవ్ ఆచార్యులు శ్రావణ్ కుమార చార్యులు, భక్తులకు వివరించి వారిచే నోములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాయ్ నోములు భాగంగా నెల రోజుల పాటు పాశురాలు అనుసంధానం చేయడం ఆనవాయితీ. 27 వ పాశురం రోజునే గోదా రంగ నాయకుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ తంతును పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఆయనకు ఆలయం లో పూర్ణకుంభము తో స్వాగతం పలికి సన్మానం ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పల్లా మురళి సదా లక్ష్మి, వికాశతరంగిని భాద్యులు,వేంకటేశ్వర శరణా గతి దీక్షా నిర్వాహకులు, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సాదుల సుగుణాకర్ సునీత దంపతుల తో పాటు ఎం.పీ.పీ బాలాజీ రావు స్వరూప. మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ. ప్రధానార్చకులు సౌమిత్రి వేణు మాధవా చార్యులు వీణా, శ్రావణ్ కుమార్ హరిణి, ప్రసాదాచర్యులు తదితరుల తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# యువతకి స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

**- సామాజిక సమరసత వేదిక**



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి- 12 (అక్షరం న్యూస్):** సామాజిక సమరసత వేదిక అద్వర్యం లో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని నేతన్న చౌక్ లో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద కి పూలమాల అలంకరించి వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కోడం రవి జిల్లా ప్రజలందరి కి స్వామి వివేకానంద జయంతి ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
యువత కి స్ఫూర్తి ప్రధాత, భారత దేశ ఆధ్యాత్మిక సాంస్కృతిక కీర్తి పథకాన్ని ప్రపంచ యవనిక పై ఎగురవేసిన యుగ పురుషుడు స్వామి వివేకానంద అని, ఈ సందర్భంగా కొనియాడారు. స్వామి వివేకానంద అసలు పేరు నరంద్ర నాథ్ దత్తా, ముద్దుగా నరేన్ అని పిలిచేవారని అన్నారు . ఆధ్యాత్మిక తతో రామకృష్ణ పరమహంస శిస్యుడిగా చేరిన నరేంద్రుడి పేరును స్వామి వివేకానందగా రామకృష్ణ పరమ హంస మార్చారని, ధీనులకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో వివేకుడు రామకృష్ణ మఠం లను నెలకొల్పా డ ని తెలియజేశారు. వివేకానంద బాల్యం నుండే మూఢనమ్మకాలు నమ్మవద్దని తన చేతల ద్వారా పటా పంచాలు చేశాడని అన్నారు. స్వామి వివేకానంద ఏకసంతా గ్రాహిఅని దైర్యశాలి అని కొనియాడారు. నిరాశ నిస్పృహలతో బ్రిటిష్ వారి కబంధ హస్తా లలో చీకట్లలో మగ్గుతున్న భారతీయులకి తన సందేశం లతో వెలుగు ని నింపిన మహనీయుడు వివేకుడు అని, స్వాతంత్ర్య సంపార్జన లో కీలక పాత్ర పోషించిన అరబింద ఘోష్, నేతాజీ సుభాష్ చంద్రభోస్, గాంధీజీ, లాల్ బాల్ పాల్ త్రయానికి స్ఫూర్తిదాయకుడు అని తెలిపారు. 1893 సెప్టెంబర్ 11 న చికాగో లో జరిగిన సర్వమత సమ్మేళనములో అమెరికా సోదర సోదరీమణులారా అని సంభోధించి భారత దేశ ఆత్మీయతని ప్రపంచప్రజల హృదయాలకి హత్తుకునేట్టు చేశాడని తెలిపారు. అన్ని మతాలు దేనికవే గొప్పవి అని అన్ని మతాల సారాంశం ఒక్కటే అని కానీ మార్గాలు మాత్రం వేరని, అన్ని మతాల సారాంశం హిందూ ధర్మములో ఉందని భారత దేశ హిందూ ధర్మ విశాల హృదయాన్ని విశిష్టత ని ప్రపంచానికి చాటిచెప్పాడని పేర్కొన్నారు. భారత దేశ యువత కై పరితపించించిన గొప్ప మహనీయుడు వివేకుడు అని, ధనం లేకపోతే పేదవాడు కాదని ఒక ఆశయం,లక్ష్యం లేనివాడు పేదవాడని అంటూ, యువత ని సంభోదిస్తూ "ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోండి, దాన్నే మీ జీవిత లక్ష్యం చేసుకోండి ద్యానించండి శ్వాసించండి కలగనండి కల నెరవేర్చే వరకు ప్రయత్నిస్తే విజయం మీ కళ్ళ ముందర సాక్షాత్కరిస్తుంది,"అని తెలియజేసిన స్ఫూర్తి ప్రధాత మన వివేకూడని తెలిపారు. ఇనుపకండరాలు ఉక్కునరాలు కలిగిన కొద్ది మంది యువత ని నాకు అందజేస్తే భారత దేశ స్వరూపాన్ని మార్చివేస్తానని విశ్వగురువు గా భారత్ ని ప్రపంచం ఎదుట నిలుపుతానని వివేకానంద అన్న మాటలని ఈ సందర్భంగా ఉటంకించారు. అందుకే వివేకానంద జయంతి ని జాతీయ యువజన దినోత్సవము గా మనము జరుపుకుంటున్నామన్నారు. కుల, మత, జాతి వర్గ లింగ ప్రాంత బేధాల్లెకుండా అందరికి ఆదర్శప్రాయుడు విశ్వనాయకుడు మన వివేకుడు అని అన్నారు. నేడు యువత మద్యానికి మారక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండాలని, ప్రతి స్త్రీ లో తన తల్లి ని చెల్లెలిని చూడాలని భారతదేశం అత్యాచారాలకు హత్యాచారాలకు నిలయం కాకూడదని యువత ని కోరారు. భారత దేశాన్ని అగ్ర రాజ్యాంగా విశ్వగురువుగా తీర్చి దిద్దే బాధ్యత మన అందరి భుజ స్కంధాలపై ఉందని అందుకు స్వామి వివేకుడు ప్రవచించిన మార్గం మన అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక నాయకులు సుంకోజు రమేష్ చారి, తుంగ పవన్ కుమార్, ఏర్రోజు శ్రీనివాస్, చిలుక వేణు, ఆడెపు రవీందర్ గాజుల వేణు బొజ్జ శ్రీను , మోర శ్రీహరి, సుంచు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**జ్యోతి నగర్ జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని లిభారతీయ జనతా పార్టీ రామగుండంలి నియోజకవర్గ కార్యాలయంలో వివేకానందుని చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు పాలకుర్తి జడ్పిటిసి లిశ్రీమతి కందుల సంధ్యారాణిలి గారు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ మహనీయుని యొక్క స్ఫూర్తివంతమైన జీవితం మనకు ఆదర్శం కావాలని అన్నారు. వారు భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందే విధంగా పనిచేశారని, తన యొక్క బోధనలతో ఎంతోమందిని స్ఫూర్తి వంతంగా తయారుచేసిన వ్యక్తి అని ప్రపంచ నలుమూలల భారత దేశ ఔన్నత్యాన్ని చాటిన గొప్ప మేధావి అని అన్నారు.
నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి యొక్క స్ఫూర్తితో మనం మన భారత దేశ అభివృద్ధిలో పాటుపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అలాగే మన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివేకానందుని యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి విన్నవించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి ( జడ్పిటిసి బిజెపి రాష్ట్ర నాయకురాలు), మెరుగు హనుమంత్ గౌడ్ బిజెపి (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు), కోమల మహేష్, సుల్వ లక్ష్మీ నరసయ్య, కొండపర్తి సంజీవ్, కోట రాజు మచ్చ విశ్వాస్, గోపగాని నవీన్ గౌడ్, కోమల్ల పురుషోత్తం, సిలివేరి అంజి, బద్రి దేవేందర్, నాగరాజు మాదరబోయిన రాకేష్, ఐత పవన్, ఆకాష్ గౌడ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన రియల్ టర్లపై కేసు



**జ్యోతి నగర్ జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసుల పట్ల మద్యం సేవించి దురుసుగా ప్రవర్తించిన సప్ప నాగరాజు, మేకల నారాయణ పై కేసు నమోదు చేసినట్లు ఎన్ టి పి సి ఎస్ ఐ జీవన్ శుక్రవారం తెలిపారు. ఎన్టిపిసి రాజీవ్ రహదారి మేడిపల్లి సెంటర్లో గురువారం రాత్రి ట్రాఫిక్ ఎస్ఐ టి ఉదయ్ కిరణ్ తోపాటు సిబ్బంది కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మోటార్ బైక్ పై వస్తున్న సప్ప నాగరాజు, మేకల నారాయణ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీకి సహకరించకుండా పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించాడని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎన్టిపిసి లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు కావడం చర్చనీయాసంగా మారింది.

# చరిత్రలో ఫాతిమా !



**- చరిత్ర మరిచిన అధ్యాపకురాలు.**

**ఫాతిమా షేఖ్,సేవలను, గొప్పతనాన్ని స్ఫూర్తి గా తీసుకోవాలి.**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 12,అక్షరం న్యూస్:** సావిత్రీ బాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళ ఫాతిమాషేక్ కు చరిత్ర లో అంతగా ప్రాముఖ్యత లభించడం లేదనేది విస్మరించలేని నిజం. ఫాతిమా షేఖ్ ను ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా కొనియాడుతారు. బాలిక విద్య కోసం సావిత్రీబాయి పూలే తో కలిసి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. పూలే దంపతులు బాలికా విద్యకు కృషి చేస్తుండగా సమాజం అంగీకరించలేదు. వారిని ఇంటి నుంచి బయటికి పంపించేశారు. ఆ సమయంలో వారికి ఉస్మాన్ షేక్, అతని సోదరి ఫాతిమా షేఖ్ ఆశ్రయం కల్పించారు. అనంతరం పుణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో పాఠశాలను నెలకొల్పారు. సావిత్రీబాయి పూలే కలను సాకారం చేసేందుకు నాడు ఉస్మాన్ షేక్ నివాసమే ఓ బడిగా మారింది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పుణే పరిసర ప్రాంతాలలో పలు పాఠశాలలను, వసతి గృహాలను ప్రారంభించారు. సావిత్రీబాయితో కలిసి బల హీనవర్గాల విద్య కోసం సాగిన అక్షర ఉద్యమంలో ఫాతిమా షేక్ భాగస్వాములయ్యారు. ఆ సమయంలో ముస్లిం కుటుంబాలలో కూడా నిరక్షరాస్యత ఎక్కువగా ఉండేది. సమాజంలో సాంఘిక సమానత్వ సాధన, మహిళా విద్యావ్యాప్తి కోసం సావిత్రీబాయి పూలే చేస్తున్న కార్యక్ర మాలలో ఫాతిమా షేక్ కీలకపాత్ర పోషించారు. ఒకానొక సమయం లో సావిత్రీబాయి అనారోగ్యం కారణంగా చాలా రోజులు పుట్టింటిలోనే గడిపారు. ఆ సమయంలో పాఠశాలలు నిర్వహణ బాధ్యతలను ఫాతిమానే చూసుకునే వారు అయినా పాతిమా షేఖ్ కు సరైన గుర్తింపు లభించ లేధు, సావిత్రీబాయికి కూడా గుర్తింపు అంత సులువుగా రాలేధు. ఆమెను గుర్తించడానికే ఎంతో కాలం గడిచింది. బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించిన కాన్షీరామ్ ప్రారంభించిన ఓ సంస్థ బ్యానర్లు, పోస్టర్లలో సావిత్రీబాయి పూలే చిత్రాలు వేయడం ద్వారా చరిత్ర కారులు ఆమె పై పరిశోధనలు జరపడం తో పాటు,దళిత, బహుజన రచయితలు సావిత్రీబాయి పూలే గురించి రాయడం మొదలు పెట్టడం తో ఆమెకు గుర్తింపు వచ్చింది. ఫాతిమా షేఖ్ విషయం లో కాన్షి రామ్ చేసినట్లు గా ముస్లిం సమాజం పోరాడ లేధు, ఫాతిమా షేఖ్ గొప్ప తనాన్ని,ఆమె సేవల గురించిన ప్రస్తావన, ఆమె చరిత్ర ను ముస్లిం సమాజం అంతగా ప్రాజెక్టు చేయలేక పోయింది. ముస్లిం బాలికలకు ఆధునిక విద్యను పరిచయం చేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ముస్లిం సమాజానికి అప్పట్లో నచ్చలేదనే కథనాలు ఉన్నాయి. ఆ కారణంగానే ఫాతిమా షేఖ్ గురించి ముస్లిం సాహితి పరులు అంతగా పట్టించుకోలేధు. దాంతో ఫాతిమా షేఖ్ సేవలు మరుగున పడి పోయాయి. ముస్లిం సమాజపు మూఢత్వం కారణంగానే ఫాతిమా షేఖ్ కు దక్కాల్సిన పేరు,గౌరవం దక్క లేదని కొందబు విద్యావంతుల ఆరోపణ. ఆశ్చర్య కర విషయం ఏంటంటే సావిత్రీబాయి పూలే, ఫాతిమాషేక్ ఇద్దరూ జన్మించింది. జనవరిలోనే. కానీ, ఒకరి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం మరొకరిని విస్మరించడం ఈ నాటి కు జరుగుతుంది. అందుకు ముస్లిం సమాజం కూడ అంతగా పట్టించుకొధు. ముస్లిం సమాజం లో ఫాతిమా షేఖ్ ను స్ఫూర్తి గా తీసుకుని ఎదగాలనే ప్రోత్సహించే దిశ గా అడుగులు వేయడం చాలా అరుధు. ముస్లిం సమాజం ఎక్కువగా నివశిస్తున్న పట్టణాల్లో సైతం స్ఫూర్తి నింపేందుకు ఫాతిమా షేఖ్ విగ్రహాలు కనబడవు. ఈ మధ్య కాలం లో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన నషీర్ అనే రచయిత ఫాతిమా షేఖ్ జీవితం పై ఓ పుస్తకం రాశారు. దాంతో ఫాతిమా షేఖ్ పై కొన్ని రచనలు మొదలయ్యాయి. సావిత్రిబాయి పూలే తన భర్తకు రాసిన ఓ లేఖలో ఫాతిమా గురించి రాసారు. ఫాతిమా సేవ,బాలిక విద్యా కోసం ఫాతిమా చేసిన కృషి ను ఈ లేఖ లో వివరిచడంతో చరిత్ర కారులు ఫాతిమా షేఖ్ గురించి రాయడం మొదలు పెట్టారు. కొన్ని ప్రబుత్వాలు కూడా ఫాతిమా షేఖ్ సేవలను గుర్తిస్తూ, ఆయా రాష్ట్రాల పాఠ్య పుస్తకాల్లో ఆమె జెవిత చరిత్ర ను ప్రవేశ పెట్టారు. ఆధునిక సాంకేతిక ప్రసార వేధికాల కారణంగా శర వెఘంగా ఫాతిమా షేఖ్ పేరు ప్రాచుర్యం పొందడం మొదలయ్యింది. ముస్లిం సమాజం కూడా ఫాతిమా షేఖ్ సేవలను,జాగృతం చేస్తూ యువత ను ప్రోత్సహించాలి. రాబోయే తరాలకు స్ఫూర్తి నింపేలా ఫాతిమా షేఖ్ సేవలను ముస్లిం సమాజం ప్రాచుర్యం పొందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.